Regd. No. H. 18.

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 3-8-73

మంచినిమ్మ మొలకలు

2 సం॥ వయసుకలిగిన మంచినిమ్మ మొలకలు రసాయనిక ఎరువులు లేకుండా పెంచబడినవి. మనప్రాంతాలకు సరిపడునవి అమ్మబడును.

వివరములకు:

హిమాలయా మైకా కంపెనీ

ఫోన్ : 585 - గూడూరు

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 30

3.8.73 శుక్రవారంనుండి నెల్లూరు శ్రీ లీలామహల్ లో ఉదయం ఆటతో ప్రారంభం

DAAG

దాగ్ (హిందీ)

రాజేష్‌ఖన్నా, శర్మిలాటాగోర్ నటించిన రమణీయ ప్రణయ దృశ్యకావ్యం కలర్ చిత్రం.

ప్రజాప్రభుత్వస్థాపనావసరాన్ని కల్గిస్తున్న రాష్ట్రపరిస్థితులు

ఎదురుతెన్నులు చూడడం, నిరీక్షణ యీనాటి రాష్ట్రరాజకీయాల లక్షణమైంది. పార్లమెంటు వర్షాకాలపు సమావేశాలు ప్రారంభం కావడంతో అందరి ఆసక్తి ఢిల్లీ పై కేంద్రీకృతమయిపోయింది. ఢిల్లీలోనే ఆంధ్రప్రదేశ్ బడ్జెటు ప్యాసయింది; గతవ వత్సరంలో జరిగిన అభివృద్ధికార్యకలాపాల సమీక్షకూడా పార్లమెంటు సభ్యులు, అధికారులు, కేంద్రమంత్రులే జరిపించారు. సుమారు మూడువందల మంది గల శాసనసభలోనే నెలరోజులు తర్జన భర్జనలు జరిగాకకూడా రాష్ట్రంలో ఏం జరుగుతుందో, ఏంజరగాలో తెలియని పరిస్థితి అయితే, రెండుమూడు గంటల చర్చల్లో తెలిసేది ఏముంటుంది?

నాయకులు అనుకునేవారు అఖిల వర్గాలు అనుకొనేవారు అజ్ఞానతిమిరంలో కొట్టుకుంటున్నారు. ఏం జరుగుతుంది, ఎప్పుడు జరుగుతుంది అనే ప్రశ్నలకు వారినుండి సమాధానాలే రావడంలేదు. అందుకనే ఏంచేయాలో ఎవరికీ తోచనని వారుచెప్పుకోవడంజరుగుతున్నది ఈనాటి రాజకీయస్థితి యిలాగనే కొనసాగితే ప్రజాజీవితంలో నిరుత్సాహంకూడా కలిగించదనేభయం వారిని ఆవరించింది. పత్రికలు వారిని చక్కగా వుపయోగించుకుంటున్నాయి.

డాక్టరు చెన్నారెడ్డి ఉద్ఘాటనలు, ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదుల సదస్సు, ఉపన్యాసాలు యీకోవకు చెందినవే.

మా హైదరాబాదు విలేఖరి

రాష్ట్రమును అలముకొన్న మిగతా సమస్యలు వీరికిపట్టవు. నిర్మాణాత్మకమయిన కృషి గవర్నరు సలహాదారులకు వదిలిపెట్టి వున్నారు. రాజధానిని సందర్శించిన రంగాగారుకూడా వేర్పాటు సమస్యగాక ప్రజలకు మరేమిలేదన్నట్టు మాట్లాడారు. సమైక్యతావాదులేకాక తామకూడా ప్రధానమంత్రికి ఇష్టులమన్నారు ఆ 'హితుల' బారినుండే ప్రధానమంత్రి యీనాడు రక్షణ కోరుకుంటున్నారని రంగాగారికి విదితమున్నట్లులేదు. దేశానికంతటికీ ప్రాతినిధ్యంవహించే వ్యక్తికి వ్యతిరేక పక్షాలవారే ఇష్టులుగాక తప్పరు; కాంగ్రెసుకో వ్యతిరేకులు ఎలాగ అయిష్టులు కాగలరు? వింతయినా స్వతపార్టీవారు కదా!

రంగాగారికి విచిత్రమయిన సూచన తోచింది. వేర్పాటువాదానికి డి.ఎమ్.కె. కి గలసన్నిహితత్వాన్నిరుజువుచేసేదది. రాజధానిలో ఆంధ్రుల పిల్లలకు చదువు పూర్తిచేసుకొనే నమ్మకం వారికి లేదట; అందుచేత తెలంగాణాలో ఆంధ్రుల పిల్లలకోసం ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసి వారికి విద్యాసౌకర్యాలు కలుగచేయాలని బ్రహ్మాండమయిన ఆలోచన దేశం ముందుపెట్టారు. అంటే తెలంగాణా ఆంధ్రుల పిల్లలకోసం కొత్తరకం 'మాలపల్లె' విశ్వవిద్యాలయం కావాలన్నమాట ఈసూచనకు ఆయన చేసినవాదం మరీ అవాస్తవికంగా వుంది. 'విదేశాల్లో ఉండే భారత ఉద్యోగుల పిల్లలకు స్వదేశాలలో ఏ విధంగా విద్యాసౌకర్యాలు కలుగచేస్తున్నారో తెలంగాణా ప్రాంతంలోని ఆంధ్రుల పిల్లలకుకూడా ఆంధ్రప్రాంతంలో అట్టి సౌకర్యం కలిగించాల'ని కోరారు.

ఈసూచనను ఎవరూ సీరియస్‌గా తీసుకొనేవాళ్ళు లేకపోయినందుచేత బాధలేదు. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలను రెండు రాష్ట్రాలుగా చేయాలనేదానికంటె ప్రమాదమయినది ఇది. తెలంగాణాలోనూ, జంటనగరాల్లోనూ గల ఆంధ్రులను విదేశాల్లో గల ఉద్యోగస్థులతో సమానమంటే తెలంగాణా ఉగాండావంటి విదేశమనుకుంటున్నారా రంగాగారు? రాష్ట్ర రాజకీయాల పరిష్కారం ఇంకాఅలస్యమయితే మరొక నాయకుడు తెలంగాణా, జంటనగరాల్లో నివసిస్తున్న ఆంధ్రులకు తెలుగుజిల్లాల్లో పునరావాసం కల్పించి వెనక్కు తరలించుకుపోవాలని సూచనచేసినా ఆశ్చర్యపడనక్కరలేదు. ఇదివరకు చీఫ్ సెక్రటరీగావున్న రాజాగారు ఉద్యోగుల మార్పిడికి ఇటువంటి తరహా ప్రతిపాదన చేశారు కూడా కదా! స్నేహపూరితంగా రాష్ట్ర విభజన చేసినా రంగాగారి సూచన ఆచరణయోగ్యం కాదుకదా!

కాని యీ ప్రకటనలకు ఒక అంతర్యం ఉంది. నివురుగప్పిన నిప్పు కాస్త మెల్లగా ఆరిపోతుందేమో అనే భయమే దీనికి కారణం. అందుకని కాస్త ఊదుతుంటే వేర్పాటువాదం ఊపిరి పోసుకుంటుందని యీ ప్రకటనల ఉద్దేశం. నిన్న మొన్నటి వరకు జరిగిన ప్రైవేటు కళాశాలల అధ్యాపకుల సమ్మె అంతర్యం కూడా అంతే; సమ్మె జరిగిన తీరుచూస్తే తెలుస్తుంది. అందరి కళ్ళు ఆందోళన కారణంగా దెబ్బతిన్న తరువాత విద్యాసంవత్సరం పునరుద్ధరించాలని తరీ కృషి చేశాడు విద్యార్థులకు ఒక సంవత్సరం వెనకబడితే జరిగే నష్టం ఆయనకు తెలుసు. తల్లిదండ్రులు పట్టించుకోకపోయినా, రాజకీయ నాయకులు చదువులను వదిలవరుచుకోక దానికి వారిని మెట్లుగా ఉపయోగించుకున్నా, ఏనాడు విద్యార్థుల చదువుల గురించి పట్టించుకోని ఉపాధ్యాయులు అనుకోకుండావచ్చిన సెలవులకు సంతోషించినా పట్టుదల విడవకుండా చతుర్విధోపాయాలను ప్రయోగించి సఫలీకృతుడయాడు.



ప్రతిభాపూర్వకమైన విలేఖరిత్వానికి సత్కారంపొందిన శ్రీ జి. కె. రెడ్డి

(అభినందనలు 5 వ పేజీలో)

వేర్పాటు ఉద్యమానికి నాయకత్వం వహించి తెరమాయనుండి నాటకమాడించిన కాలేజి టీచర్లకు ఇది మింగుడు పడలేదు. అందుకనే ఒక్కసారిగా వారి డిమాండ్లు గుర్తుకు వచ్చాయి సమ్మె చేస్తామని బెదిరించారు. పరిపాలనా దక్షుడుగా తరీఖాను ఏవికోరికలు మన్నించగలడో మొదటినుండి చెప్తూనే వచ్చాడు. స్థూలంగా చెప్పాలంటే వ్యత్యాసానికి అదనపు వ్యయాన్ని కల్పించేదాక మిగతావి అన్నీ అంగీకరించాడు. ఐదు వారాల సమ్మె చేశాకకూడా వారు అదనంగా సాధించినదేమీలేదు. కొందరు నర్సును రోగిని అవశేషను కెబినెట్‌కు వదలకనపెట్టాలని ఫీజా హెచ్చిస్తారట అలాగ యీ అధ్యాపక బృందం పరీక్షలు దగ్గరకు వచ్చేక తమ కోర్కెలు తీర్చాలని అవకాశాన్నిబట్టి కల్లుకోవాలని పట్టుబట్టారు.

ప్రజా ప్రభుత్వమేర్పడితే ఏమవుతుందో తెలీదు; కాని తరీఖాకు రాజకీయాలు లేవు. పరిపాలన నిర్వహణకాక ఆయనకు ఇంకొక విషయం అనవసరం. అందుని

—తరువాయి 8 వ పేజీలో

సోమశిలకు త్వరలో శంకుస్థాపన?

రెండు దశలుగా ప్రాజెక్టు నిర్మాణం : మొదటి అంచెలో డ్యాం, రెండవ దశలో కాల్వల త్రవ్వకం

ఒక శుభవార్త-

సోమశిల ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన జరగబోతూంది. కనుచూపుమేరలో వున్నట్టేవుండి, అంతలోనే అంతర్ధానమైపోతూ, అందీ అందని ఆశాఫలంగా మిగిలిపోతూ, నెల్లూరు జిల్లా రైతాంగం ఆశా నిరాశలమధ్య ఊగిసలాడేట్టు చేస్తున్న సోమశిలకు స్వయంగా ఇందిరమ్మే వచ్చి పునాదిరాయి వేసినా వేయవచ్చు.

ఇటీవల రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి కేంద్రమంత్రి శ్రీ కె. యల్. రావుకు సోమశిల విషయమై ఒక విజ్ఞాపన యివ్వగా, అప్పుడాయన ఈ శుభవార్త జనార్దనరెడ్డి చెవ్వలో వేశాడట.

సరిగ్గా ఈ రోజున్నే ఢిల్లీలో సోమశిల నిర్మాణ ప్రయత్నానికి నాంది ప్రస్తావన జరుగుతూంది. 3, 4 తేదీల్లో ప్లానింగ్ కమీషన్ ఆంధ్రప్రదేశ్ ప్లానింగును ఆమోదిస్తుంది. అందులో సోమశిల ప్రతిపాదన కూడా చేర్చబడింది. అంటే మన సోమశిలకు గ్రీన్ సిగ్నల్ యిచ్చేశారన్నమాట. ఇక త్వరలో మిగతా లాంఛనాలన్నీ పూర్తయితే, బహుశా సెప్టెంబరులో ప్రధాని శంకుస్థాపన చేయడానికి రావచ్చునట!

ప్లానింగులో చేర్చబడిన సోమశిల పథకం రెండుదశలుగా వుంది. అంటే అంచెలంచెలుగా ప్రాజెక్టు నిర్మాణం జరగుతుందన్నమాట. మొదటిదశ డ్యాము నిర్మాణం; దానికి 17 కోట్లు కేటాయించారట. రెండవదశ కాల్వల త్రవ్వకం; దానికి 17 కోట్లు కేటాయింపబడ్డాయట.

మా విలేఖరి

దశలవారీ నిర్మాణమని పేరేగానీ, ఒకదానివెంట మరొకటి నిరాఘాటంగా నిర్మాణం జరిగిపోతుందట ప్లానింగులో చేర్చబడ్డది గనక యిక ప్రారంభంకూడా అట్టే ఆలస్యంకాదని ఆశించవచ్చు.

ఆ మధ్య చీఫ్ ఇంజనీరు శ్రీ మద్రే నెల్లూరు వచ్చినప్పుడు ఆయనొక మాటన్నాడు. సోమశిల ఎత్తు ఎంత? జిల్లా ప్రాంతాలకేనా, మెట్టతాలూకాలక్కూడా ఏమైనా మోక్షం లభిస్తుందా?-వగైరా వివాదాలకు యిది సమయం కాదని ఆయన అన్నారు. నిజానికి వివాదాలవల్ల మనం చాలా నష్టపోయాం. ఏకంగా, వివాదరహితంగా ప్రయత్నించి వుంటే, అందరూ ఒకేమాటమీద నిలబడి సోమశిలను కోరివుంటే-ఇంత ఆలస్యం జరిగివుండేదికాదు.

ఇప్పటికైనా మనం ఈ వాస్తవాన్ని గుర్తించడం అవసరం. సోమశిల రాబోతున్నది. వచ్చేదాన్ని రానివ్వకుండా చేసే వివాదాలు అవసరంలేదు. ఎత్తు ఎంత?-అంటే జిల్లా కంతటికీ కావల్సినంతావస్తుంది; తప్పదు. తప్పకుండా చేసుకునే అవకాశాలున్నాయి. మెట్టతాలూకాలకు మోచేయి చూపాలనే ఆలోచన అధికార్లలో కనిపించదు. వాళ్ళ కసలీ వివాదమే పట్టినట్టులేదు. మనమూ ఆ ధోరణిని గమనించి వ్యవహరిస్తే న్యాయం జరుగుతుంది. ముఖ్యంగా మన ఓటానాయకులు గుర్తించాల్సిన సంగతిది!

పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. కామాక్షయ్య మాకొక జాబు వ్రాశాడు. ఇటీవల ఆయన హైదరాబాదులో పి. డబ్ల్యు. డి. డెప్యుటీ సెక్రటరీగావున్న మన పాత కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్‌ను కలుసుకొని, సోమశిల విషయం అడిగాడట. ఆయన ఆశావహంగానే చెప్పారట. ఐదవ ప్రణాళికలో కొంతమొత్తం అడిగివున్నామని, అన్ని ప్రయత్నాలూ జరుగుతున్నాయని చెప్పారట.

శుభదినం త్వరలో రాబోతుంది; మన జిల్లా రైతాంగం కలలు పండించే తరుణం ఆసన్నంకాబోతుంది; సోమశిల అవతరించబోతున్నది!

———

రండి! రక్షణపొందండి!!

రక్షణ

మనిషికి పాదరక్షణ ముఖ్యము. కనుక అరుణా వారి పాదరక్షలు కొని రక్షణపొందండి. మీరు గూడూరు పట్టణానికి వచ్చినపుడు గవర్నమెంటుహాస్పిటల్ యెదురుగావున్న మా రిటైల్ "షో రూం"కు దయచేసి మీకు కావలసిన పాదరక్షలుకొని రక్షణ పొందండి.

అరుణా షూ స్టోర్సు.

H. O. విజయవాడ-3.

పంచాయతి సమితి రాపూరు
టెండరు నోటీసు

No. 787/72

ఈ దిగువ పేర్కొనిన ప్రకారము రాపూరు సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలురహాస్టలుకు బియ్యము తదితర ఆహారవస్తువులు సరఫరాచేయుటకు పిలువేసిన టెండర్లు 20-8-73 తేది సాయంత్రము 4-30 గం. రాపూరు బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరువారిచే కోరబడుచున్నవి.

వివరములు: (1) వని పేరు: 100 మంది విద్యార్థులకు బియ్యము తదితర సరకులు సరఫరా చేయుటకు (2) ఒక విద్యార్థికి రోజుకు సరఫరా చేయవలసిన వస్తువులు.

1. బియ్యము 438 గ్రా.
2. పప్పులు 44 గ్రా.
3. నూనె 17.5 గ్రా.
4 పాలు 8 గ్రా.

5. కూరగాయలు 0-08 పై. ప్రకారం పై సరుకులకు కావలసిన వస్తువులు అనగా మిరపకాయలు, ఉప్పు, చింతపండు, ధనియాలు, ఆవాలు, కిరోసిన్, ఎల్లిగడ్డలు వగైరాలతోసహా అన్నివస్తువులు మొదటితరగతికి చెందినదిగా వుండవలెను.

3. సరఫరా చేయవలసిన కాలము: సెప్టెంబరు 73 నుండి ఏప్రెల్ 74 వరకు.

4. చెల్లించవలసిన డిపాజిట్టు: రూ. 100

5. ప్రభుత్వమువారు ఒక్కొక్క విద్యార్థికి నిర్ణయించిన గరిష్టరేటు ధరమేరకు రూ. 28 లు నెలకు టెండరుఫారములు తదితర వివరములు స్వయముగాకాని లేక పోస్టుద్వారాగాని రాపూరు బి. డి. ఓ. కార్యాలయము మేనేజరుగారివద్దనుండిగాని ఆఫీసు పనిచేయువేళలందు పొందవచ్చును. టెండర్లు 28-8-73 సాయంకాలము 4-30 గంటలకు బి. డి. ఓ. గారిచే గాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని టెండర్దుదార్ల సమక్షమున సమితి కార్యాలయములో తెరువబడును.

ధరావత్తుసొమ్ము రాపూరు సబ్ ట్రెజరీలో పంచాయతి సమితి సామాన్యనిధికి చెల్లించి సదరు చలానాను జతపరచవలయును ఎన్నికైన టెండరుదారుడు రూ 10,000 లకు 31-8-73 తేది లోగా సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలు చేసి ఆహారవస్తువులు 1-9-73 తేదినుండి సరఫరా చేయుటకు అగ్రిమెంటు చేయవలయును. టెండరును కారణము తెలుపకయే తిరస్కరించుటకు బి. డి. ఓ. గారికి సర్వహక్కులున్నవి.

యస్. నరసింహారావు,
బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు

హెచ్చరిక

నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా, వాకాడు గ్రామములో హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘముచే నడుపబడుచున్న బాలబాలికల వసతిగృహములలో గత సంవత్సరం సాంఘిక సంక్షేమ బోర్డింగ్ గ్రాంటు పొందినవారికి గను, ప్రభుత్వము వారు ప్రత్యేకమైన వసతిగృహములు ఏర్పాటుచేసినప్పటికి యింతవరకు ఎవరు సదరు వసతిగృహములలో చేరుటకు వచ్చియుండలేదు. వారందరికి యిందుమూలముగా తెలియచేయుటమేమనగా వారు వెంటనే ప్రభుత్వమువారు ఏర్పాటు చేసిన వసతిగృహములలో చేరక పోయినచో మన్ముందు ప్రభుత్వమువారు ఏర్పాటు చేసిన వసతిగృహములలో చేరుటకు అర్హత అవకాశము కోల్పోవుదురు మరియు వారికి బోర్డింగు గ్రాంటు ఏమియు మంజూరు చేయుబడదు.

కనుక వారందరిని ప్రభుత్వమువారు ఏర్పాటుచేసిన వసతిగృహములలో వెంటనే చేరవలసినదిగా హెచ్చరిక చేయడమైనది.

యం. నర్సింహారావు,
జిల్లా సాంఘిక సంక్షేమాధికారి- నెల్లూరు.

జమీన్ రైతు

శ్రీ ప్రమాదీచ శ్రావణ శుద్ధ పంచమి శుక్రవారం 3-8-73

ప్రధాన సమస్య

దేశంలో అన్నిటికంటె అతి ప్రధానమైన సమస్య ధరలపెరుగుదలను అరికట్టడం; అధిక ధరల కారణంగా అదుపుతప్పిపోతున్న పరిస్థితులను ప్రమాదకరంగా పరిణమించకుండా కాపాడటం. దేశాన్ని ప్రస్తుతం కలవరపరుస్తున్న సమస్య యిది ఇది ప్రభుత్వ సమస్యలేకాదు, పార్టీ సమస్య లంతకుముందేకాదు; దేశ హితాన్ని కోరే ప్రతి పౌరునికి సంబంధించిన సమస్యలివి.

ధరల పెరుగుదలను పెరుగుదల అనడానికి కూడా లేదు; అది పరుగు, రాకెట్ వేగం! కాకుంటే రోజు రోజుకు, గంట గంటకు 'పరీ' అని పెరుగుతూ పోవడమేమిటి? ఎన్నడూలేని పరిస్థితి ఇది. ఒక్క ఆహార ధాన్యాలేకాదు, అన్ని వస్తువుల ధరలు పెరిగిపోతూనే వున్నాయి. అడ్డు అదుపులేని ఈ పెరుగుదల చూస్తుంటే, ప్రభుత్వమనేది ఒకటున్నదా అనిపిస్తున్నది. ఈ పరిస్థితి ఎక్కడకు దారితీస్తుందా అనే భయ సందేహాలు కలుగుతున్నాయి.

ఎందువల్ల పెరుగుతున్నాయి? ఎవరివల్ల పెరుగుతున్నాయి? అంటే, ప్రభుత్వ అలక్ష్యంవల్ల అసమర్థతవల్ల, అవినీతివల్ల, విధానాల లోటుపాట్లవల్ల అని చెప్పక తప్పదు. ఆహారధాన్యాల వుత్పత్తిలో హెచ్చు తగ్గులుండవచ్చు; కాని ఇతర వస్తువులు కరవు కావడానికి అంతగా ఆస్కారంలేదు. ఆహారధాన్యాల కొరతకూడా ప్రమాదకరమైన స్థాయిలో లేదు. వస్తువుల వుత్పత్తి తగ్గితే, కొరత ఏర్పడితే, వస్తువు లభ్యం కాకుండా పోవాలి కాని మన పరిస్థితి అదికాదు. సక్రమమైన ధరకు వస్తువు దొరకదు; ఎక్కువ ధర పెడితే ఎంతైనా దొరుకుతుంది! వస్తువు కొరతైతే ఈ విధంగా ఎట్లా జరుగుతుంది? పంపకంలో లోపం వల్లనే ఈ విధంగా జరుగుతున్నదనుకో వలసి వస్తున్నది. పంపకంలోని లోపం అంటే ప్రభుత్వ విధానాలలోని లోప మనుకోవాలి. ప్రభుత్వ ప్రమేయం లేనంతవరకు సరసమైన ధరకు, ఎంతైనా దొరికే వస్తువు ప్రభుత్వ ప్రవేశంతో కొరతవుతున్నపుడు, ధర పెరిగిపోతున్నపుడు ఇంకొక విధంగా అనుకోలేము.

ఏ వస్తువైనా తీసుకోండి, కంట్రోలు విధించగానే పరిస్థితి మారిపోతున్నది. రసాయనిక ఎరువులు పుష్కలంగా లభ్యమవుతుండినవి; నిర్ణీత ధరకంటే తక్కువకే దొరుకుతుండినవి. ఇప్పుడు కరువు ఏర్పడడానికి కారణమేమి? ఎరువుల వినియోగం ఎక్కువై వుండవచ్చు; కాని అమ్ముడుపోకుండా నిల్వవున్న పరిస్థితి, కొరతగా ఎట్లాపరిణమిస్తుంది? కొరత అనుకోవడానికి, బ్లాక్ మార్కెట్లో ఎక్కడనుండి వస్తున్నది? చక్కెర, సిమెంటు, అయిల్సు ఒక్కటేమిటి? అన్నింటి ఆహార పదార్థాల విషయంలో కూడా కొరతకు, ధరల పెరుగుదలకు ప్రభుత్వ ప్రమేయమే కారణమని మా అభిప్రాయం. సేకరణ పంపకాల్లో ప్రభుత్వ జోక్యమే వుండకూడదని, దురాశాపరులైన వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలకు ప్రజలను అప్పగించాలనేది మా వుద్దేశ్యంకాదు అధిక ధరలను అరికట్టాలి; దొంగనిల్వలను అరికట్టాలి; నిర్దాక్షిణ్యంగా, కఠినాతికఠినంగావ్యవహరించాలి. ప్రభుత్వం ఆ పని చేయలేక, ప్రజలను హింసలకు గురిచేస్తున్నదేమో ననిపిస్తున్నది. అదుపులేని ప్రభుత్వ జోక్యంవల్ల, ధరలుతగ్గకపోగా, వస్తువు కరువై పోతున్నది. ప్రభుత్వాధిపతులు ఈ వాస్తవాన్ని గుర్తించలేకున్నారు.

అధికధరలవల్ల ప్రజల జీవనం దుర్భరమైపోయింది. రూపాయకు విలువే లేకుండా పోయింది. దా. గ్రెషేక్ చైనాలోవలె పరిస్థితులు వికృతతాయా అనే భయం కలుగుతున్నది. ఏమి తినడం, ఎట్లా బ్రతకడం నే అలజడి, ఆందోళనలతో ప్రజ వుక్కిరిబిక్కిరై పోతున్నారు. ప్రజలలోని ఈ అసంతృప్తి, ఆవేదన వి విపరీత పరిస్థితులకు దారితీస్తాయా అనిపిస్తున్నది. వివిధ స్థాయిలలో అధిక ధరలకు నిరసనగా జరుగుతున్న ప్రయత్నాలు కేవలం ప్రతిపక్షాలవారి అహమయిత్యాల క్రింద జమకట్టలేము. వాటికి ప్రజల అండ వుంటుంది. బ్రతుకులు జరగనప్పుడు, అన్యమార్గం లేనప్పుడు ఎంత తెగింపుకైనా ప్రజలు సిద్ధం కావచ్చు. ఆ ప్రమాదం ఇప్పుడు స్పష్టంగా కనపడుతున్నది. పేదసాదల సంగతేకాదు; నెలకు వేయిరూపాయలు సంపాదనకలిగిన బహుకుటుంబీకుని స్థితి కూడా దుర్భరంగానే వుంది. అందువల్లే ఏ వర్గంలోనూ సంతృప్తిలేదు, శాంతి లేదు. దేశమే ప్రేలడానికి సిద్ధంగావున్న అగ్నిపర్వతంవలెవుంటా అనిపిస్తున్నది. ప్రభుత్వం మేల్కొనాలి, తొందరపడాలి; రానున్న ప్రమాదాన్ని గర్తించాలి; తక్షణ చర్యలకు వుక్రమించాలి. ధరలు తగ్గుముఖం పట్టకుంటా, ఇక ఏమాత్రం పెరిగినా పరిస్థితులు చేయిదాటిపోతాయి. ప్రభుత్వం పూనుకుంటే, అసాధ్యమైన పనికాదిది. కృష్ణ జిల్లా కలెక్టరు ఒక్కడు వ్యాపారుసు దాసోహం అనిపించ గలుగుతున్నాడు ప్రభుత్వపూనికవుండి, నీతిగా నిజాయితీగా వ్యవహరించే వుద్యోగులుంటే, ధరలు తగ్గడానికి నెలలు పట్టలేదు, రోజులుచాలు. ప్రతి వస్తువుకు గిట్టుబాటైన ధర నిర్ణయించి, ఆధర అమలు జరగడానికి ప్రభుత్వం తన శక్తినంతా వుపయోగించ గలిగితే, పరిస్థితులు అదుపుకు రావడం కష్టమేమీకాదు. ప్రభుత్వం ఇక్కడ విఫలమవుతున్నది; కంటిచేలో కన్ను పొగొట్టుకొని, వప్పచట్టిలో దేవులాడినట్లు వ్యవహరిస్తున్నది. ప్రభుత్వదృష్టి వాస్తవికంగా వుండాలి; ఆచరణ యుక్తంగా వుండాలి. ప్రతిపక్షాలుకూడా ఈ విషమ పరిస్థితులను, రాజకీయ లాభాలకు వుపయోగించుకోకుండా, ప్రజలను రెచ్చగొట్టి అరాజకాన్ని కల్పించకుండా, ఈ సమస్యను దాటుటకు నిర్మాణాత్మకంగా బాధ్యతాయుతంగా సహకరించాలి. ప్రభుత్వము-ప్రతిపక్షము అనే భేదంలేని అతి ప్రధాన సమస్యగా దీనిని పరిగణించాలి!

జనవాణి

కంచే చేనుమేస్తుంది!

ఇటీవల జరిగిన గుజరాత్ కాంగ్రెసు శాసనసభ పార్టీ పార్టీనాయకుని ఎన్నికకు పర్యవేక్షకుడుగా కేంద్రమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ పంపబడ్డారు. ఆయన అక్కడ ఓటింగు జరిపించి, బ్యాలెట్ పేపర్లను ఢిల్లీకి తెచ్చారట ఓట్ల లెక్కింపు ఢిల్లీలో విదేశ వ్యవహారాల కార్యాలయంలో జరిగి దట. కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నంత మాత్రాన ఆ పార్టీ వ్యవహారాలు ప్రభుత్వ కార్యాలయంలో జరపడం అనుచితం కదా? పార్టీకి సంబంధించిన ఓట్లలెక్కింపుతో కేంద్ర ప్రభుత్వ యంత్రాంగానికి ఏమి సంబంధం? పార్టీ వ్యవహారాలు నిర్వహించుకోడానికి పార్టీ కార్యాలయం వుండగా ప్రభుత్వ కార్యాలయంలో జరపాల్సిన అవసరం ఏమొచ్చింది? ఇది అధికార దుర్వినియోగం కాదా? కేంద్రంలోనూ, కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాల్లోనూ ప్రతిపక్షాలకు ఆదర్శప్రాయంగా, ఒకరు వేలెత్తిచూపడానికి అవకాశంలేని విధంగా వుండాల్సిన కాంగ్రెసుపార్టీ ఇట్లాంటి అవకతవకలు చేయడం గర్హనీయం. పార్టీకి, ప్రభుత్వానికి వుండాల్సిన దూరాన్ని తగ్గించేసి; ఒకదానిలో ఒకటి మిళితంచేసేస్తే అది ప్రమాదకర ధోరణి అవుతుంది. అనర్థాలను పెల్లవేసే కాంగ్రెసు పార్టీయే యిట్లాంటి అనౌచిత్యాలు చేయడం కంచే చేనుమేస్తున్నట్టు అవుతుంది.

నెల్లూరు —విస్సా రామచంద్రరావు

సమాధానాల్లేని ప్రశ్నలు!

1967 సెప్టెంబరు 8 తేది 'జమీన్ రైతు' సంపాదకీయం సారాంశం- ఇప్పుడు క్రొత్తగా తీసుకొన్న నిర్ణయం మొత్తం అన్నిస్థాయిల్లోను ఐదేళ్ళలోపల ప్రాంతీయ భాషల్లోనే విద్యాబోధన ప్రారంభం కావలెనన్నది. శ్రీ దగ్గాగారి హయాంలో వచ్చిన త్రిభాషావిధానం యిప్పుడు పద్నాలుగు భాషల విధానంగా ఛిన్నాభిన్నమైంది.

ఈ పద్నాలుగు భాషల విధానంతో ఏకీభవించలేక శ్రీ దగ్గా రాజీనామాచేస్తూ వేసిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు లేవు. ప్రాంతీయ భాషల్లో విద్యాబోధన చేస్తే, ఆ ప్రాంతీయ భాషకు మరొకటి మాతృభాషగావున్నవారి గతేమిటి? అసలు ప్రాంతీయభాషలో అంతగా ప్రావీణ్యంలేని అధ్యాపకుల భవిష్యత్తేమిటి? ప్రతిభావంతులైన అధ్యాపకులు మరొక ప్రాంతానికి వెళ్ళి ఉన్నతోద్యోగాలు చేసుకొనే అవకాశమే లేదా? ఏ ప్రాంతం వారు ఆ ప్రాంతంలోనే, ఎదుగూబొదుగూ లేకుండా వుండిపోవల్సిందేనా? ఇంగ్లీషుకు స్వస్తిచెప్పి అధునిక ప్రపంచంతో, విజ్ఞానంతో సంబంధాలను చేజేతులా తెగగొట్టుకోవల్సిందేనా? ఐదేళ్ళలో ప్రాంతీయ భాషల్లో పాఠ్యగ్రంథాలు సమగ్రంగా తయారుకాగలవా? -ఇవన్నీ శ్రీ దగ్గా రాజీనామా లేఖలో ఉదహరించిన సందేహాలు.

శ్రీ దగ్గా విద్యామంత్రిగా ఎంతో రాణించారు; ఎంతో రంజకులైనారు. అట్లాంటి దగ్గా విదేశాగమ క్రియైనా, విద్యావిషయంగా వచ్చిన వివాదంవల్ల ప్రభుత్వం నుండి వైదొలగడం గమనార్హం- ఇదీ ఆనాటి 'జమీన్ రైతు' సంపాదకీయ సారాంశం.

ప్రాంతీయభాషల్లో విద్యాబోధన ప్రారంభమై నాలుగేళ్ళు పూర్తయింది. ఆనాడు దగ్గా తన రాజీనామాలో ఉదహరించిన ప్రశ్నలకు ఈనాటివరకూ ఎవ్వరూ సమాధానాలు చెప్పలేకవిడానే మిగిలిపోయాయి. అవి వివ్వటికీ ప్రశ్నలుగానే వుండిపోయే ప్రమాదకూడా వుంది.

అన్నారెడ్డిపాళెం —జి. ఎన్. రెడ్డి.

శరీఫ్ రాక – ఒక సూచన

శరీఫ్‌గారి రాక సందర్భములో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలవారు, ఇకరులు ముందుగా కలిసి మాట్లాడుకొని ఒకే విన్నపాన్ని అందించడం మంచిది. గత 6 మాసాలలో తీవ్ర వేదాలకు లోబడిన జిల్లా పురోభివృద్ధిని దృష్టిలో వుంచుకొని పెద్ద వరుసకు చెందిన శ్రీ బెక్కవరపు రామిరెడ్డి వంటివారినిగాని, బెజవాడ గోపాలరెడ్డివంటివారినిగాని మనం ఈ పని అప్పగించడం సముచితము. గత 27 సంవత్సరాలలో వ్యక్తిగతంగా వన మండలిము ప్రాముఖ్యతకు వచ్చి నప్పటికిఎన్నడూ గణనీయమైన మేలు వనకు జరిగియుండలేదు. త్వరలో 30 మందితో కూడిన ఒక కమిటీని ఏర్పరచి అనేక చిన్న పెద్ద విషయాలను ఏకరువు పెట్టకుండ, సోమశిల, కరువుశాశ్వత, వైద్యశాలాల వంటి ముఖ్యమైన సంగతులను మాత్రమే వసం చేయడం అవసరం. ఒక రింటిపైని కాకి వరొకరింటిపైన వాల కూడదనే మోడిప్టే మన దీనస్థితి

—తాకవ 12 వ పేజీలో

PHILIPS

మోసపోవద్దు!

మార్కెట్టులో ఫిలిప్సు డూప్లికేటు బల్బులు ట్యూబులైట్లు, ఫిట్టింగులు అమ్మబడు చున్నవి. మోసపోవద్దు.



Philips Philettina 15 RL 211
Rs. 177 (Taxes Extra)

ఫిలిప్సు డీలర్సువద్దనే కొనండి.

25 వాల్టు బల్బు	రూ. 2-25
40 ,,	2-50
60 ,,	2-50
100 ,,	3-00

Night Lamp	Rs 3·00
4 Feet Fitting with Tube	39·00
4 Feet Tube	12 50
2 ,,	11-50

సాయినాథ్ అండ్ కంపెనీ, నెల్లూరు.
ఫోన్ నెం: 78.

అవినీతి పరులు, దురాశాపరులు దుస్సలహాదార్లు, దండగరాయుళ్లు -వీరిదే ప్రధానపాత్ర!

25 సంవత్సరాల స్వరాజ్యం అనుభవించగా వచ్చిన మార్పేమిటి? పై తరగతుల వారికి స్వరాజ్యానికి పూర్వం అది లేకపోలేదు. స్వరాజ్య ప్రాప్తి కలిగిన తర్వాత కొత్తరకం పై తరగతులవారు పొసగేవారు. పాతవారికీ కొత్తవారికీ ఈ తరగతులవారికి ఎందునా లోపంలేదు. ఎటొచ్చీ మరీ కింది తరగతుల వారికే మునుపు, ఇప్పుడూ బాధ లెక్కువ.

మన పుణ్యదానంలో, 'ఆకలి ఆకలి' అంటే 'అంకలి' అని అరుస్తూ ప్రదర్శనాలు జరిగేవి. వీటిని కిందివారి పక్షాన పైవారే చక్కగా ఆర్గనైజ్ చేసేవారు.

ఇక పేదలకు దారి గోదారి తప్ప ఏది కన్పించదు- పేదల దమేల్కొనక పోతే! అది సంపన్నుల ప్రభుత్వం వారికి మధ్య తరగతివారు తోడుదొంగలు. వీరికి నీతికి-అవినీతికి భేదం తెలియదు. కార్య సాధన ముఖ్యం. సామాన్య ప్రజలను లాటీ/సినిమా దా/లో వంతులు వేసికొని స్వాహాచేస్తారు. వీరిలో ఒకరొక్కరు నిందించుకుంటారు. విగ్గరగా కేకలు వేసుకుంటారు. అంతలోనే సర్దుకుంటారు.

ప్రభుత్వాన్ని తిడుతూనే వుంటారు. దానిచేతనే పనులు చేయించుకుంటారు. అవినీతికి మార్గాలను వెతికి చూపించి

**** చుండి జగన్నాథం ****

స్వరాజ్యం వస్తే స్వర్గసీమ అనే ఆశలను చిగురింపజేసి, అన్నానికి అంగలార్చే జనానికి చూపి, తమ వెనుక వారినందర్నీ వేసుకుని ఊరేగినారు.

ఇప్పుడు ఆ కిందివారికి దక్కిందేమిటి? ఆకలిమంటల బాధలు మండే ధరలు. ఇవి కొందరు వారికే పరిమితమై వుంటే పై తరగతుల వారికి శ్రద్ధ అంతలో వుండేది కాదు. మండే ధరల వల్ల ఎక్కువ ఆదాయాలు గలవారు మరింత ఎక్కువ ఆదాయాలకోసం ఆందోళనచేసి నెగ్గుతున్నారు. అందువలన, కొన్నాళ్ళకు మళ్ళీ ధరలు మరీ మండిపోతున్నవి.

తక్కువ ఆదాయాల వారికీ, తమ ఆదాయాలను పెంచుకోలేని పేదలకు ఏరోజు కారోజు శ్రమించి అర్జించుకునే వారికి మంట లెక్కువైనవి. మంటల వేడికి తాళలేకున్నారు.

ఒక పూటకు గింజలు దొరకని వారెందరో? దొరికినా, గడ్డలు పెడ్డలు కిరుకని తినగలవారెందరో? వస్తులున్నారని అనరాదు. కరువు కాటకం వచ్చిందనకూడదు. అనావృష్టి వలన ఆహారం కొరవడిందన వలె ఎక్కువ - తక్కువ మాట్లాడితే ప్రభుత్వం ఒప్పుకోదు.

ప్రభుత్వ సేవకులనందర్నీ లోగట్టుకుంటారు. ఎన్నికలవస్తే వీరే సందులు చిప్పుతారు. నిరుపేదల వోట్లను అయిదు-పది - కరవై - ముప్పై ఇచ్చి కొనడానికి సాయపడి, అవినీతి పరులే గెల్చేటట్టు చూస్తారు.

ఇక నిరుపేద లంటారా? పేదవారి కోపం పెదవికి చేటు. నక్సలైట్లవలె దుస్సాహసం ఎవరైనా చేస్తే, చితకపొడుస్తారు. కాల్చి చంపేస్తారు దొరికితే, కేసులకు లొంగనివాడుకాని కావచ్చువాని, బందిఖానాలో పడేస్తారు. వారి క్రౌర్యాన్ని జ్ఞాపకంచేసి అమానుషమైన క్రౌర్యానికి వారిని గురిచేస్తారు. ఆ తర్వాత కొన్నాళ్ళకు ఈ నాటక రాయుళ్ళలో కొందరు సానుభూతి వాక్యాలతో వారిని సమీపిస్తారు. కొందరి చేత 'తప్పులొప్పించి' విడుదల చేయించి, ఆ ఘనకీర్తికై ప్రశంసను పొందుతారు. కొందరు సభలు చేసి, జైళ్ళలో నక్సలైట్ ఖైదీలపై జరిగే అత్యాచారాలను ఖండిస్తూ ఉపన్యాసాలు దంచేస్తారు.

ఇదీ వరస.

శాంతియుతంగా ప్రచారం చేసి పేదలను ఆర్గనైజ్ చేస్తే ఫలితాలు రాకపోవు. కాని, చైనా పిచ్చిపట్టిన యువకులకు, యువతులకు ఓపికలుండవు. 'చేర్మన్ మావో మా ఛేర్మన్' అని అంటారు. ఈ దేశంలో పుట్టి, పెరిగి, మనలను నడిపిన గాంధీ బోధలన్నింటిని సరిగా అర్థం చేసుకుని ప్రచారం చేయగూడదా? ఆచార్య వినోబాభావే చెప్పేది తప్పా?

ప్రభుత్వం, సంపన్నులు, అవినీతి పరులు, బ్లాక్‌మనీ దొరలు గాంధీ వినోబాలను ఆరాధిస్తారు. వారి బోధలు విని భేష్, భేష్ అంటారు. ఆచరణలో నీళ్ళు కార్చిపెడతారు.

పేదవారిని వాస్తవంగా ప్రేమించేవారు గాంధీ, వినోబాలను సంపన్నుల సంకెళ్ళను విడిపించవలెను. గాంధీ ఏమన్నాడు? అట్టడుగున వున్నవాణ్ణి పైకి లేవదీయమన్నాడు, హరిజన బాలికను దేశానికి రాష్ట్రపతి చేయమన్నాడు. వినోబా ఏమన్నాడు? ఉన్నదానిలో అందరం పంచుకుని తిందాం అన్నాడు.

ఇవి ఆర్థిక పండితులకు నచ్చలేదు. పేదరికాన్ని పంచుతావా? - కాదు ఉత్పాదన పెంచి, పంపిణీ చేస్తాం అన్నారు. అందుకై ప్లానింగ్ వేశారు. ఇందులో అన్ని సంపన్నులకే ఉపకరించినవనీ, దీని పంపిణీ పద్ధతిలో ధనికులు మరింత ధనికులై పేదలు మరింత పేదలైపోయినారని తేలింది.

నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ నిర్విరామంగా పనిచేసింది. బ్లాక్‌మనీ కుప్పలైపోయింది. అమెరికన్ పి. ఎల్. 480 ద్రవ్యమంతా వుండిపోయింది ద్రవ్యోల్బణం మితిమీరింది. ధరలు అదుపులోకి రామన్నవి. పేదలకు దిక్కులేదు. ఇతరులు కేకలు వేసి దానికైనా శక్తి కలిగివున్నారు.

ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి పేదల సంఘటన ద్వారా గాంధీ, వినోబాల మార్గాన్ని అనుసరింప చేసివుంటే, వారూ బాగుపడేవారూ, దేశమూ బాగుపడేది. ప్రభుత్వం వినకుంటే, పరోక్ష ప్రభుత్వం వచ్చేది.

పేదల వద్దగానీ, పేదలను నిజంగా ప్రేమించే వారివద్దగానీ ఆ శక్తి లేకుండెను. పర్యవసానం: ప్రస్తుత విషమస్థితి.

సామాన్య ప్రజలకందరికీ వున్నంతలో సౌఖ్యాన్ని పంచిన చైనా విషయమై డెన్మార్క్ (సహకార స్వర్గసీమ) నుంచి వచ్చిన ఒక యువకుడు, బుద్ధిశాలి అమితోత్సాహంతో పేదల పెన్నిధి అని ప్రఖ్యాతి గాంచిన మన ప్రధానమంత్రిని ప్రశ్నించినాడు. ఆ యువకుని తాత్పర్యం ఏమనగా- చైనాలో జరిగిన ఈ మార్గం మన భారత దేశంలో సాధ్యంకాదా?

దానికి మన ప్రధానమంత్రి సమాధానం విన్నారా? చైనాలో రెండవ అభిప్రాయానికి తావులేని పద్ధతిలో కథ నడుస్తున్నది. ఇది ఏ దేశానికైనా మంచిదిగదు-భారత దేశంలో వైవిధ్యాలున్నందువలన అసలే సాధ్యంకాదు-అదీ సమాధానం.

వైవిధ్యాన్ని ఆదరించి, మన ప్రభువులు పేదలకై ఏంచేశారు? వారిని పొత్తుగా మరచిపోయినారు. గాంధీ వినోబాల పలుకులు ఆచరణ యోగ్యమైవుంటే, చైనాను మించి మన దేశంలో సామాన్య ప్రజలకు సౌఖ్యం, ఉత్సాహం కలిగేవి.

చైనాలో అందరికీ అన్న వస్త్రాలకు లోపం లేకుండా చేసి, ఆ స్వాతంత్ర్యాలను తీశారు. మనమూ అందర్నీ కాపాడుకుని అవసరమనుకుంటే అస్వాతంత్ర్యాలను చేయ గలిగే వారము.

—కొరవ 10 వ పేజీలో

శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానము

నరసింహులుకొండ - నెల్లూరుజిల్లా.

శ్రీ లక్ష్మీతాయార్ల తృతీయ వార్షిక లక్ష కుంకుమార్చన ఆహ్వానము

శ్రీ లక్ష్మీతాయార్ల ప్రీత్యర్థము స్వస్తి శ్రీ ప్రమదీచనామ సంవత్సర (శ్రీవర్ధిశ్రమైన) శ్రావణమాస కృష్ణ ఏకాదశి శుక్రవారమునకు సరియగు తే 24-8-73 ది ఉదయము లక్షకుంకుమార్చన జరపబడును. సదరు కైంకర్యములో పాల్గొనదలచిన భక్తులు రూ 10/- (పది) చెల్లించిన వారి గోత్రనామములతో ఒక సహస్రనామార్చన జరిపించి, కుంకుమ ప్రసాదము అందచేయబడును. గనుక భక్తులు పై కైంకర్యములో పాల్గొని శ్రీ లక్ష్మీతాయార్ల కృపాకటాక్షములకు పాత్రులుగా కోరుచున్నాము.

ఇట్లు లక్షకుంకుమార్చన కమిటి

శ్రీ అయితా సుబ్బరాయుడుశెట్టి, శ్రీ మాధవగిరి హనుమాచార్లు,

శ్రీ యం. వేణుగోపాల్ (సెక్రటరి)

కార్యక్రమము: ఉ. 5 గంటలకు తిరువారాధన, ఉ. 6 గంటలకు తిరుమంజనము, ఉ. 7 గంటలకు లక్షార్చన ప్రారంభము, మ 2 గంటలకు మహానివేదన, మంగళహారతి మరియు రాత్రి 8 గంటలకు

శ్రీ లక్ష్మీతాయార్ల పల్లకిసేవ

గమనిక: బాబులుగాని, మనియార్డర్లుగాని ఈ దిగువ తెలిపిన అడ్రసుకు పంప ప్రార్థన.

యం. వేణుగోపాల్.

16/189 బొమ్మలగడ్డవారివీధి - నెల్లూరు.

ఉన్నమాట —

మన చదువులు

*** ప్రహసనంగా ఈ పరీక్షలెందుకు?**

*** అరాజకంగా ఈ విద్యాలయాలెందుకు?**

మొన్న బస్‌లో ప్రయాణిస్తుంటే, అందులో విద్యార్థులుగూడా కొందరెక్కి వున్నారు. పదవతరగతి వారట; నెల్లూరు సెంటరులో పరీక్షలు వ్రాసి, సాయంత్రం తమ వూరికి పోతున్నారు వాళ్ళ హైస్కూలు టీచరొకరు ఆ బస్సులోనే ఎక్కాడు.

"ఏమిరా సీటుందా?"-అని అడిగాడు టీచరు.

"లేదుసార్! ఒక్క ప్రశ్నకైతేవుంది"- ఒకవిద్యార్థి సమాధానం.

"ఒక ప్రశ్నకుకూడా లేదుసార్, సగం ప్రశ్నకైతే వుంది"- ఇంకోవిద్యార్థి.

"పాతిక ప్రశ్న అయితే పడుతుంది"- మరోవిద్యార్థి అరచాడు.

"లోపలకుపోయి సీటు చూసుకోండి సార్"- ఇంకో విద్యార్థి సలహా ఇచ్చాడు.

ఈ విధంగా సాగింది ఆ గురుశిష్యుల సంవాదం. అటుకు ఆ టీచరు ఆ విద్యార్థుల మధ్యనే ఇరుక్కొని కూర్చొని, వారితో సరదాగా కబుర్లు చెప్పుకుంటూ ప్రయాణం సాగించాడు.

నాకు మాత్రం ఈ సన్నివేశం బాధాకరంగా వుండినది. అధ్యాపకుడంటే విద్యార్థికి ఎంత విలువ లేకుండా పోయాడో, ఎంత చులకనై పోయాడో ఈ సంఘటనను బట్టి వూహించుకోవచ్చు. గురుశిష్య సంబంధం ఇంత నిగ్గుమాలినతనంగా వుంటే, విద్యార్థులకు చదువు శిక్షణ ఎట్లా అబ్బుతాయి? విద్యార్థులలోని క్రమశిక్షణా రాహిత్యం దేశానికి వుపద్రవ హేతువని నా అభిప్రాయం. దీన్ని ఎదుర్కొనుటకు మార్గాలాలోచించకుంటే మునిగిపోతాం!

* * *

తొమ్మిదవ తరగతి వరకు పరీక్షలను రద్దుచేసిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎంత తెలివైనవాడో అనిపిస్తుంది. పరీక్షలు పెట్టి పరువు పోగొట్టుకొనే బదులు, పరీక్షలను రద్దు చేయుటమే క్షేమంగదా!

అసలుకు పరీక్ష అనేది ఒక ప్రహసనమై పోయింది. కాపీలు, చిట్టీలు సర్వసామాన్యం; బోధార్యవంతులైన పరీక్షాపరి

యథార్థవాది

శీలకులు వాటితో అస్పర్శ చెప్పడమూ సామాన్య విషయమే అయిపోయింది. వాస్తవ దృష్టితో అలౌకిక వర్తించు దెవరైనావుంటే బెదరింపో, దేహశుద్ధో అనివార్యమై పోయింది. పిల్లలు చదవడమూ అంతంత మాత్రంగానేవుంది. విద్యార్థులు పాఠ్యపుస్తకాలు కొనడంలేదు; కొన్నా చదవడంలేదు. గైడ్లు, నోట్సులే వాళ్ళకు పాఠ్యపుస్తకాలు. వాళ్ళకు కావలసింది భాషాజ్ఞానంకాదు, విషయపరిజ్ఞానంకాదు; పరీక్షను దాటడాని! అవసరమైన ఉపకరణాలు. ఆ ఉపకరణాలే ఈ గైడ్లు, నోట్సులు, చిట్టీలు, కాపీలు, బెదరింపులు, దౌర్జన్యాలు. పరీక్షలు పాస్ కావడానికి అడ్డదారులు చూసుకుంటున్నాడు విద్యార్థి. బహుశా-అధ్యాపకుడు కూడా అతని ధోరణిని గమనించే బోధన చేస్తున్నాడేమో! పూర్వం ట్యూషన్ అనేది చాలా అరుదు,

—కొరవ 10 వ పేజీలో

రామచంద్రపురం డి॥ ము॥ కోర్టులో

రాజమండ్రి సబుకోర్టు O. S. 25/71 E P. 639/72

ముక్కాల సత్తెయ్య ... ... వాది.

మల్లెపూడి లక్ష్మణరావు ... ... ప్రతివాది.

ఈ నెంబరు వారంటు మొత్తముకుగాను 2-వ ప్రతివాది తాలూకు యిస్తిహారు దాఖలా ఆస్తిని పై కోర్టువారియెదుట తే 14—8—73 ది పగలు 11 గంటలు లగాయతు వేలం వేయబడును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాటషరతులు వాది అడ్వకేటుగారివద్దను, పాటకాలమందు కోర్టు నాజరుగారివద్దను దొరకును.

— షెడ్యూలు —

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా ద్రాక్షారామం గ్రామం తాలూకు ఆస్తి వివరం- తిరాయితీ.

పల్లం రి. స. నెం	పర్మితం	వ. మీ.
1) నెం. 47 పూరా.	5-18	20760-87
2) నెం 49/1 దు ,,	0-39	1678-21
3) నెం. 62/4 దు ,,	0-62	2604-06
4) నెం. 62/6 దు ,,	0-28	980-78
5) నెం. 62/9 దు ,,	0-40	1618-74
6) నెం. 81/1 దు ,,	2-38	8417-16
7) నెం 82/6 దు ,,	0-75	3085-14
	కుల్లు 9-90 ట్లు	

భూమిన్ని అందలి నానావిధ ఫలవృక్షములుసహా పికలాటుగా తనఖాకు లోబడి వాది కిమ్మత్తు రూ 10000-00 లు, అమీనా కిమ్మత్తు 1-వ అయిటం రూ 30280, 2-వ అయిటం రూ 2348, 3-వ అయిటం రూ 3720, 4-వ అయిటం రూ 1380, 5-వ అయిటం రూ 2400, 6-వ అయిటం రూ 14280 7-వ అయిటం రూ 4500 లు.

— వి. వెంకట్రాయుడు.

వాదితరపు అడ్వకేటు.

కనకాంబరం పూలు పూయిస్తే ఎకరాకు 10 వేలు ఆదాయం!

కనకాంబరంపూలు స్త్రీలకు ప్రత్యేక ఆకర్షణ. ఈ పూలకు వాసన లేకపోయి నప్పటికి, పూవు అందమునకు స్త్రీలు మనసులపడతారు. ఈ పూలు మద్రాసు రాష్ట్రములోని సమ్మదిపూండి నుండి నెల్లూరుకు దిగుమతి అగుచున్నవి. అటువంటి దిగుమతి లేకుండా నెల్లూరు జిల్లాలోనే యీ పూలు సాగుచేసి పండించే అవకాశములు ఎక్కువగలవు. నెల్లూరు జిల్లాలోని యిసుకగలిసిన తేలిక నేలలు, తేలికనేలలు

శ్రీ వి. ఎల్. ఎన్. శాస్త్రి

భూములు యీ పైరు సాగు చేయుటకు అనువైనవి

రకములు

కనకాంబరములలో రెండు రకములు గలవు. 1. నారింజ రంగుగల పూలు, 2. పసుపురంగుగలపూలు. వీటినే ఢిల్లీ కనకాంబరములు అనికూడ అంటారు.

భూమి తయారి

భూమిని 4 నుండి 6 సార్లు దుక్కిచేసిన్న వలెను. బాగుగా చివికిన పశువులయెరువు గాని, కంపోస్టు ఎరువు ని ఎకరమునకు 25 బండ్లు వేయవలెను. నారింజరంగుగల పూలరకము వేయుటకు బోదెలు, బోదెలు మధ్య 2 అడుగుల దూరము వుండునట్లు బోదెలు తోలవలెను. పసుపురంగుగల పూలరకము వేయుటకు 3'×3' దూరములో ఒక అడుగునుండి 1/2 అడుగు లోతుగల గుంటలను తీయవలెను.

నాటు పద్ధతి

నారింజరంగు పూలరకము విత్తనములు నారుపోసి నాటవలెను. ఒక యకరము నాటుటకు 2 కె. జి. ల విత్తనము సరిపోవును. 22,000 మొక్కలు ఒక యకరములో వుండునట్లు చూడవలెను. నారు బోదెకు ఒకవైపు మాత్రమే నాటవలెను.

పసుపురంగు పూలరకము (ఢిల్లీ కనకాంబరము) కొమ్మల ద్వారాగాని, అంట్ల ద్వారాగాని నాటవలెను. ఒక యకరమునకు 5,000 కొమ్మలుగాని, అంట్లుగాని సరిపోవును. వీటిని 3'×3' దూరములో చేసిన గుంటలలో నాటవలెను.

ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్‌వారి

"సువర్ణ ముక్తాది గుటిక"

(బంగారుచే పొదగబడినది)

సువర్ణము, ముత్యము కలిసినది. నరముల బలహీనతకు, రక్త వృద్ధికి, వాతదోషములకు దివ్యమైనది.

40 మాత్రలు: రూ. 26 00 లు.

నెల్లూరులో స్టాకిస్టు:

ది ఆర్యన్ మెడికల్ స్టోర్సు,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్, ఇండియన్ మెడిసిన్ సేల్సు హౌస్‌వారి అన్ని ఆయుర్వేద ఔషధములు, ఇంజక్షనులు దొరకును.

నిమిషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం

జలుబు, తలనొప్పి, [illegible] — [illegible] తగ్గుతుంది. [illegible] అమృతాంజనం రాయండి. [illegible] గుణం [illegible]. 78 సంవత్సరాలపైగా [illegible] అమృతాంజనం! [illegible] అమృతాంజనం [illegible] దొరుకుతుంది.



అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది.
నొప్పులను, జలుబును రప్పున, తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్



నీరుకట్టుట

నాటినవుడు నీరుకట్టవలెను. నాటిన 3 రోజుల తర్వాత మరల నీరుకట్టవలెను. ఇట్లు నీరుకట్టుటవలన నాటిననారు బాగుగా బ్రతుకును. తర్వాత వారమున కొకసారి నీరుకట్టుచు రావలెను.

ఎరువులు

ఎకరమునకు 120 కె. జి సూపరు ఫాస్ఫేటు, 100 కేజి. మ్యూరియేట్ అఫ్ పొటాష్ దుక్కిలో వేయవలెను. నాటిన 3 నెలలకు యకరమునకు 125 కేజీలు అమోనియంసల్ఫేటు వేయవలెను. ప్రతి 6 నెలలకు ఒకసారి పై తెల్పిన ఎరువుల మోతాదు వేయవలెను.

అంతరకృషి

కలుపు మొక్కలను తీసివేయవలెను. ఒకటిరెండుసార్లు పారతో నేలను త్రవ్వి మొక్కల మొదళ్ళలో మట్టిని చేర్చవలెను. ప్రతిసారి ఎరువులు వేసినపుడు యీ విధముగా చేయుట మంచిది.

నారింజరంగు పూలరకము

ఈ రకము నాటిన 3 నెలలలో పూయుట ప్రారంభించును. రోజుమార్చి రోజు పూలు కోతకోయవలెను. ఎకరమునకు ప్రతికోతకు 8 నుండి 10 కేజీలు పూలువచ్చును. ఎకరమునకు 2,000 కే. జి. లు పూలువచ్చును. కె. జి. పూలు రూ 5/-ల వంతున ఎకరమునకు రూ 10,000/- ఆదాయము వచ్చును. సేద్యపు ఖర్చులు 2 సంవత్సరములకు రూ 3000/- అగును. నికరాదాయము ఎకరమునకు రూ 7,000/- వచ్చును.

పసుపురంగు పూలరకము

ఈ రకము నాటిన 3 నెలలనుండి పూలుపూయుట ప్రారంభించును. సంవత్సరమునకు 250 సార్లు పూలు కోయవచ్చును. ప్రతి కోతకు 10 నుండి 12 కేజీలు పూలువచ్చును. సంవత్సరమునకు 20,000 రూపాయలు మొత్తము ఆదాయము వచ్చును. ఆరంజిరంగు పూలకంటె యీ పూలు ఎక్కువ ధర సంపాదించును. కే. జి 8 రూపాయలు వరకు పోవును. కాని యీ రకము వేయుటకు ఎక్కువ ఖర్చు అగును వేళ్ళూరిన కొమ్మలుగాని అంట్లుగాని ఒకటి 0-50 పైసలనుండి 0-60 పైసలు అగును. మొదటి సంవత్సరము యీ రకము వేయుటకు ఎకరమునకు రూ 4,000 లు ఖర్చు అగును. తర్వాత సంవత్సరములలో ఎకరమునకు రూ 1000 నుండి 2000 రూపాయలు ఖర్చు అగును. యీ రకము 10 నుండి 15 సంవత్సరముల వరకు పువ్వులు వచ్చును. యీ రకము మల్లెసాగు చేసే ప్రాంతాలలో సాగు చేయవచ్చును.

——

పల్లెల వార్తావళి

ఏకాడు 'జ్యోతి' ఆరిపోలేదు!

ఎవరు ఎన్ని విధాలుగా ఆర్పాలని ప్రయత్నించినా, వాకాడు జ్యోతి ఆరిపోయేట్లులేదు! 36 వ సారిగా మొన్న 15 తేదీ జ్యోతి వెలిగింది చూస్తేదు, అట్లనే వుంది!

ఈసారి విశేషం ఆ జ్యోతి దినంనాడే అనుకోకుండ సామిక వ క్షేమశాఖ జాయింట్ డైరెక్టరు, మరికొంద[illegible] అది [illegible] ప్రమోదంలో [illegible] పోతారు, ఆ సేవాజ్యోతి శాశ్వతంగా అట్లనే వుంటే [illegible]!

మరొక విశేషం - యమునికి [illegible] కూడా వెరవని [illegible] నాయకులు మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఎం. ఎల్ సి. శ్రీ వి పి. రాఘవాచారి [illegible] సంస్థలను సందర్శించారు. [illegible] సంస్థలను గూర్చి [illegible] మాట్లాడారు. [illegible] రాజకీయ [illegible] విమర్శలు, ప్రశంసలు [illegible]; వావిలాల, రాఘవాచారి [illegible] పరిశీలకుల అభిప్రాయాలే ప్రమాణాలు. వారి ప్రశంసలను, అభినందనలను పొందగలిగిన ఆ సంస్థలు, ఆ 'సేవాజ్యోతులు' (ఇవి వారి మాటలే) ధన్యులే అని ప్రాసం.

[illegible] విద్యాసంస్థల [illegible] పత్రికాకలు ఈ సంవత్సరం కూడా [illegible] నిండుగానే జరిగేట్లున్నాయి. [illegible] కూడా!

బుచ్చి బస్‌స్టాండ్

దొడ్ల వంశీయులకి ఏర్పాటుచేసిన దేవాలయం [illegible] కుండా, మేనకూరు [illegible] ఏర్పాటుచేసిన [illegible] వైపు [illegible]; కావలి, [illegible] పాలెం, [illegible] రెడ్డిపాలెం, [illegible], [illegible] మెర్ల, రేబాల [illegible] బస్‌స్టాండు అయిపోయిందని; ప్రయాణీకులకు చాల శ్రమగా, ఖర్చుగా వుందని; [illegible] "40 పైసలు [illegible] ప్యాసింజరు" [illegible] వాపోతున్నారు.

పంచాయితీ [illegible] విషయమిది.

వెంకటగిరి-రాపూరు బస్సులు

ఈ రూటులో వెలుగు బస్సుల ట్రాఫిక్ వుంది; కాని రెండు బస్సులే వున్నాయి; అందులోనూ ఒకటి తిరిగితే ఇంకొకటి తిరగదు. ప్రయాణీకులు అవస్థపడిపోతున్నారు. ఈ మధ్య రెండు రోజులనుండి ప్రసవవేదన పడుతున్న ఒక గర్భిణి వెంకటగిరి ఆస్పత్రికి పోవడానికి బస్సు కోసమని రెండు పై[illegible] వచ్చింది. కాని ఆపూట బస్సులేదు. ఒకసారి కొత్తదంపతులు బస్సు ఎక్కాలని వచ్చారు; బస్సు [illegible]; [illegible] లోపలికి [illegible]; [illegible] కూడా పోయారు. ఆ యువతీయువకులు మానసికంగా ఎంత బాధపడివుంటారో వూహించండి! వెంకటగిరి-రాపూరు బస్సుల సంబంధించి ఇటువంటి సంఘటనలు, వన్నివేశాలు అనేకం - అంటున్నారు వెంకటగిరి పాఠకుడు శ్రీ పాయసం మధుసూదనరావు.

ప్రయాణికుల రద్దీని లెక్కవేసి, బస్సుల సంఖ్యను పెంచకూడదా?

తోటపల్లిగూడూరు విజ్ఞప్తి

[illegible] సంఘానికి [illegible] దానిని [illegible] ప్రయోగ సంస్థగా మార్చి, రైతులకు ఎరువులు వగైరాల సరఫరా చేయించవలసిందిగా శ్రీ ఏ. [illegible] అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విజ్ఞప్తి [illegible] విచారించదగి.

ఇస్కపాళెం రేడియోగోష్ఠి

జిల్లాలో అత్యుత్తమంగా నిర్వహింపబడుతున్న ఇస్కపాళెం గ్రామీణ రేడియో గోష్ఠిని పౌరసంబంధశాఖ డిప్యూటీడైరెక్టరు శ్రీ మల్లవరపు రాజశేఖర్[illegible] స్వయంగా [illegible], గోష్ఠి [illegible] శ్రీ [illegible] ఒక [illegible] ఆ గోష్ఠి సభ్యులను మేమూ [illegible]!

అన్నారెడ్డిపాళెం కుండలి

యువకులు "[illegible] యువజన[illegible]" పేర ఒక వ[illegible] నెలకొల్పి, [illegible] రిజిస్టరుకూడా చేసుకున్నారు. గ్రామాల [illegible], [illegible] స్వచ్ఛందంగా

— రాజ 11 వ పేజీలో

PHILIPS

ALLWYN REFRIGERATORS AVAILABLE

Authorised Dealers:
BABU ELECTRONICS
KAPU STREET, NELLORE.

విచ్చేయండి—

చెయ్యేరిగిన వంటవాళ్లు, మర్యాద ఎరిగిన వడ్డెనదారులు, మీకు తృప్తికలిగించడమే తమ ధ్యేయమని భావించే నిర్వాహకులు, నెల్లూరు మర్యాదగలిగిన నెల్లూరీయుల కృషిఫలితమే

హొటల్ నవయుగ
బోర్డింగ్ & లాడ్జింగ్

1 బిషప్ అవెన్యూరోడ్డు, మైలాపూరు, మద్రాసు-4.
ఫోను: 76164.

నెల్లూరు కబుర్లు

విమర్శకుడు

శరీన్

సంఘోద్ధారకు శ్రీ శరీన్ అగస్టు మూడవ వారంలో కావలి, నెల్లూరువారంలోకాని జిల్లాలో పర్యటించవచ్చునని తెలుస్తున్నది. అధికారయుతంగా వారి కార్యక్రమం ఇంకా నిర్ణయించబడలేదు.

మంత్రులుగిత్రులవంటి అనధికార లైతే, పర్యటన కార్యక్రమం హైదరాబాదులోనే నిర్ణయమై, కలెక్టరు వగైరాలకు తెలియ పరచబడేవి. శరీన్ ఐ. సి. ఎస్. ఆఫీసరు గనుక; ఆయన కార్యక్రమం ఇక్కడే నిర్ణయమయ్యేట్లుంది.

కలెక్టరు బదలీ

కలెక్టరు శ్రీ కె. ఓబయ్య బదలీ చేయబడినట్లు, ఆయన స్థానంలో శ్రీ రామభూపాలరెడ్డి అనే తెలంగాణీయుడు నియమింపబడినట్లు అధికారవార్త. శ్రీ ఓబయ్య ప్రస్తుతం శ్రీశైలంగుర్ల ఇంగ్లండు వెళ్ళివున్నారు.

ఓబయ్యగారు కలెక్టరుగా వచ్చి ఆరు మాసాలే అయింది. ఇంతలోనే బదలీయా? కొత్తగావచ్చిన ఒకఅధికారి జిల్లా పరిస్థితులను, సమస్యలను అవగాహనచేసుకోడానికి, పరిష్కారం చేసుకోడానికి వాస్తవంగా ఆరునెలలు చాలవు. అటువంటిది ఒక్కో కలెక్టరును ఆరునెలలు తిరక్కముందే మార్చేస్తుంటే, జిల్లా పరిపాలన రెడ్డెక్కి మొదలావదమేనేదా? ఓబయ్యగారి బదలీ వదంతిలో ఎంత నిజముందో మాకు తెలియదు కాని, అది కేవలమైనామాత్రం రద్దు చేయడం వుచితం.

ఓబయ్యగారి ఆరునెలల పాలన శాంతంగా, సౌమ్యంగా చల్లగా, వివాద రహితంగా సాగింది ప్రతి విషయాన్ని తొందరపాటు లేకుండా, సంయమన దృష్టితో చూడాడనే పేరువచ్చింది.

అభినందనలు

విషయ వివరణలో సిద్ధహస్తుడైన పాత్రికేయుడు. 'హిందూ' పత్రిక ఢిల్లీ అధిపతి శ్రీ టి కె రెడ్డి ఉత్తమ విలేఖరిగా దుర్గాదాస్-రత్నాదేవి ట్రస్టుచే సత్కరింపబడినాడు. టి కె రెడ్డి నెల్లూరీయుడని, శ్రీ గుంపాటి రామచంద్రారెడ్డి సోదరుడని అందరికీ తెలుసు.

ఈ దేశంలో అన్నిరంగాలలో విశిష్ట సేవలకు గుర్తింపులు, సన్మానాలు, సత్కారాలు వున్నాయికాని, జర్నలిజంలో ప్రతిభావంతులైన వారికి ఏమీలేదు సాత్రికేయుడికి ఒక శాపం వుంది. అందరికీ అందలాలెక్కించడమే కాని, తానెక్కే అదృష్టం అతనికి లేదు. అందరికీ బాకాలూదడమేకాని, పూదించుకునే యోగం అతనికి లేదు. పాత్రికేయుడు ఒక అజ్ఞాత జీవి; స్వీయ ప్రాధాన్యతలు ఆశించని నిస్వార్థజీవి. అటువంటివాడికి పదవులు, అధికారాలు రాకపోయినా; తన రంగంలోనైనా ఒక చిన్న గుర్తింపు లభించడం న్యాయం; అది అతనికి మహదానందకరమవుతుంది. పాత్రికేయుల ప్రతిభ గుర్తింపుకు విదేశాల్లో ఎన్నోబహుమతులున్నాయి; అమెరికాలోని పులిట్జర్ బహుమతి వున్నతమైనదిగా పరిగణింపబడుతుంది. పాత్రికేయుడికది నోబెల్ బహుమానంతో సమానం. మనదేశంలో ఈ దుర్గాదాస్-రత్నాదేవిట్రస్టు అవార్డు వీటిలో మొదటిది. అందువల్ల దాని సత్కారం అపూర్వమైనదే అవుతుంది. ఆ సత్కారాన్ని పొందగలిగిన శ్రీ టి కె. రెడ్డి అభినందనీయుడు

టి. కె. రెడ్డిలో పుట్టుకతోనే పత్రికా రచనా లక్షణాలు వచ్చినవేమో ననిపిస్తుంది. విద్యావంతుడు కాకుంటే రైతుగానో; చదువుకొంటే వుద్యోగిగానో జీవిత రంగంలో ప్రవేశించవలసిన శ్రీ టి కె రెడ్డి. పత్రికా రంగానికి పోవడమేమిటి? టి కె రెడ్డి స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొని చేపట్టిన వృత్తి పత్రికానిర్వహణ; శ్రీనగర్‌లో 'కాశ్మీర్ టైమ్స్' అనే ఇంగ్లీషు వారపత్రికను నెలకొల్పి సంపాదకత్వం నెరపాడాయన. కాశ్మీర్‌మీద పాకిస్తాన్ దండయాత్ర సమయంలో, ఆజాద్ కాశ్మీర్‌లో చిక్కుకొని, అక్కడనుండి బొంబాయికి తప్పించుకొనిపోయి సంచలనం కల్గించిన వ్యక్తి శ్రీ టి. కె. రెడ్డి. 'బ్లిట్జ్' పత్రికద్వారా సాహసవంతమైన విలేఖరిగా వరిటిపై 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ద్వారా వున్నత ప్రమాణాలను పాటించే సమర్థుడైన రిపోర్టరుగా పేరపొంది, 'హిందూ' ద్వారా చెరగని కీర్తి గడించిన వ్యక్తి శ్రీ టి. కె. రెడ్డి. రచనాకౌశలం ఎట్టిదన్నా, విషయాన్ని విశదపరచి చెప్పడంలో టి. కె. రెడ్డిగారి



శతమానం భవతి!

అగస్టు 5 తేదీ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు పుట్టిన రోజు; 66 పూర్తయి; 67 లో ప్రవేశిస్తున్నారు. వయస్సు పెరిగేకొద్దీ ఆయనలో జ్ఞాన తృష్ణ. సారస్వతాధ్యాయ నాభిలాషకూడా సమానాంతరంగా పెరుగుతున్నట్టుంది. అందువల్లనే ఆయన వయస్సును మించిన నట్లు కనిపిస్తారు; నిక్కోత్సాహంతో వున్నట్లు అనిపిస్తారు. గోపాలరెడ్డిగారు రాజకీయరంగంనుండి ప్రతిష్ఠాకరంగా, గౌరవప్రదంగా, అభినందనీయంగా, నిష్కల్మషంగా విరమించుకొని, సాహితీ రంగంలో స్తంభాయమానంగా నిలిచారు. వారి పుట్టినరోజులు శతమానం కావాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము.

ప్రత్యేక అద్వితీయమైనది. కాంగ్రెస్ చీలిక రాజకీయాల్లో, భారత - పాకిస్తాన్ యుద్ధంలో; ఒక్కమాటలో చెప్పాలంటే సంక్లిష్టసమయాన్నిటిలో ఆయన వివరణాత్మక వ్యాసాలు పాఠకులకు వేడివేడి గారెలు! నెహ్రూకు వ్యతిరేకమైనా, ఇందిరమ్మకు అప్రియమైనా జంకని పాత్రికేయుడు శ్రీ టి కె. రెడ్డి తిరుగులేని తత్వం, నిర్భీకపు ప్రవృత్తి, సాహసస్వభావం ఆయన జీవిత విజయ రహస్యాలేమో ననిపిస్తుంది. మాటలో, మర్యాదలో, నమ్రతలో ఆయన్ను చూసి నేర్చుకోవలసింది ఎంతో వున్నదనిపిస్తుంది.

నెల్లూరు మరిచిపోలేనివారిలో శ్రీ టి. కె. రెడ్డి ఒకరు. వారికి మా హృదయ పూర్వక అభినందనలు.

శ్రీ తిమ్మారెడ్డి

తిరిగేవాలు, తిక్కనేనోరు వూరకుండలేవంటారు. బాల్యంనాటి ప్రజాసేవా రంగంలో పనిచేస్తూ, ఎవ్వరికీ లొంగకుండా మాట్లాడడానికి అలవాటుపడిన శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారిది నిర్భయపూరితంగా, సోమరి కార్యం మంచి ఎట్లాగా స్పందించగలరు?

30, 31, 1 తేదీలలో శ్రీ తిమ్మారెడ్డిగారు కావలి, నెల్లూరు పాంతాల్లో పుంచినారు. రైతుసదస్సు ఉప్పు వృత్తిదార్ల సమావేశం. రాజకీయబాధితుల పరామర్శ వగైరా కార్యక్రమాల్లో పాల్గొన్నారు

ధరల ఆందోళన

యువసేవదలో కారాంతానికి ఎగబ్రాకుతున్న నిత్యావసర వస్తువుల ధరలను కాస్త బ్రేక్ సి, అదుపులోకి తేవాలని కమ్యూనిస్టులు, సోషలిస్టు ప్రజాసంఘాలు, కాంగ్రెసోషలిస్టు సంయుక్తంగా ఆందోళన ప్రారంభించారు. 29 తేదీ ఒక అఖిలపక్ష సదస్సు జరిపి, అప్పట్నుంచీ రోజూ ఊరేగింపులు, నినాదాలు చేస్తున్నారు. జిల్లా కలెక్టరును కలుసుకొని చర్చించారట; అధికార సహకారిస్తానన్నారట; వ్యాపారులను పిలిపించి సంప్రదింపులు జరిపారట. అవి యింకా ఒక కొలిక్కి వచ్చినట్లులేదు. ఈలోగా అఖిలపక్ష సదస్సు తరఫున కిలో ఒక్కరూపాయి లెక్కన కొంత బియ్యం అమ్మించారట.

ఇతరవస్తువుల విషయమై కలెక్టరుగారు హోల్‌సేల్ వ్యాపారులను స్టాకు వివరాలు తమకు తెలియచేసి, తాము ధరలు నిర్ణయించేవరకూ అమ్మకం చేయవద్దు అదేశించారట. ఈ దెబ్బతో రీటైల్ వ్యాపారుల ధరలు ఆకాశం అంటుకొన్నాయి!

ధరలను అదుపులోకి తీసుకురావడానికి హోల్‌సేల్ వ్యాపారులను బిగించి లాభం లేదు. మార్కెటుకు స్టాకు రాకపోతే, వున్నస్టాకే మించిమీరిన ధరలకు అమ్ముకుంటారు. ఉన్నదొక్కటి అయిన దొక్కటి అవుతుంది!

మళ్లీ పరీక్షలు

ఎస్. వి. యూనివర్శిటీ డిగ్రీపరీక్షలు రెండవ-సారి అగస్టు 21 తేదీ నుండి జరుపుతారట. కాలేజి లెక్చరర్ల సమ్మె కాలంలో జరిగిన పరీక్షలకు కూర్చున్న వారుకూడా ఈ పరీక్షలు వ్రాయవచ్చునట. వి. ఆర్. కాలేజి ఆఫీసులో ప్రతి దినము 11 గంటల నుండి దరఖాస్తు ఫారాలని, వాటిని పూర్తి చేసి 6తేదీలోగా ప్రిన్సిపాల్‌కు అందజేయాలని, ఇంతకుముందు యిచ్చిన విత్‌డ్రా ఫారములు పరిశీలించి వి.ఆర్. కాలేజి అధ్యాపకసంఘ కార్యదర్శి శ్రీ సి. సంజీవరావు తెలియజేస్తున్నారు.

సమ్మె కారణంగా నిలిచిపోయిన ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలు అగస్టు 6 నుండి 12 వరకు జరుపబడ్తాయని వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ తెలియజేశారు.

రూపాయికోసం హత్య!

నాయుడుపేటలో 26తేదీ రాత్రి 10-30 గంటలప్పుడు హంసా ప్రసాద్ (25) -నే బస్టాండులో పనిచేసికొనేఅతణ్ణి గయుడు అని ముద్దుగా పిలవబడే కాయంపాటి వెంకటేశ్వర్లు కత్తితో పొడిచి చంపేశాడు. ఆ గయుడికి అంత క్రోధం ఎందుకు కల్గిందో తెలుసా?_ఒక్క రూపాయికోసం! బస్టాండు పిల్లకాయలు పేకాడుకొంటున్నారట; కొందరు పైపందెం కాస్తున్నారట. గయుడు హంసా ప్రసాద్‌తో ఒక్క రూపాయి పైప పందెంకాసి, పరాజయుడయ్యాడట. అతన్ని అందరూ కలిపి గేలిచేశారట. అతడు ఉక్రోషం పట్టలేక, వెళ్ళి కత్తితెచ్చి ప్రసాద్‌ను డొక్కలో ఒక్కపోటు పొడిచాడట ప్రసాద్ నాయుడుపేట హాస్పిటల్లో చచ్చిపోయాడు; గయుడు నెల్లూరు పెద్దాసుపత్రికి చేర్చబడ్డాడు.

ప్రాణమంటే ఎంత చులకనైపోయిందో, హత్యచేయడమంటే ఎంత తేలికైపోయిందో చూడండి!

సర్పంచ్ బర్తరఫ్

కురుగొండ సర్పంచ్ వంగూరు సుందర రామరెడ్డి పంచాయతీనిధులు దుర్వినియోగం చేశాడన్న అభియోగం ఆక్షరాలా రుజువై అతన్ని పదవినుండి తొలగిస్తూ పంచాయతీరాజ్ డిప్యూటీసెక్రెటరీ 10 తేదీ ఉత్తర్వువేశారు. అనర్హుడ దీనికి ఏవాదు పట్టప్రాణమే! 31 తేదీలోగా పంచాయతీ రికార్డులువగైరా ఉపసర్పంచ్‌కి అప్పగించి ఆయన పదవిలోనుండి తప్పుకోవాలని ఆఆర్డరు సారాంశముటే. ఇంతవరకూ ఆయన అప్పగించలేదట! ఎంత ధైర్యమండీ!

పుణ్యతీర్థాల్లో మరణం!

ఢిల్లీలో ప్రత్యక్ష అంధుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా వుండిన నెల్లూరీయుడు శ్రీ కాకాల కామాక్షయ్య ఆచార్య (49) జూలై 2 తేదీ హరిద్వార్‌లో మరణించారు. పుణ్యతీర్థాలు సేవించుకోడానికి ఆచార్య ఒక బస్సులో బదరీ వగైరా ప్రాంతాలకు వెళ్ళి, హృషికేశ్‌కు పోతుండినాడట. హృషికేశ్ 20 మైళ్ళు వుందనగా బస్సు చెడిపోయిందట. మంచినీళ్ళకోసం దగ్గరలోవున్న కొండ దగ్గరికి వెళ్ళాడట పాపం. తిరిగివస్తుండగా కొండమీద రాళ్లుజారి ఆచార్య తలమీద పడ్డాయట తీవ్రమైన గాయాలతో ఆయన్ని హరిద్వార్ హాస్పిటల్‌కు తీసుకరాగా నాలుగురోజుల తర్వాత చనిపోయారు.

ఆచార్యగారిది సర్వేపల్లి-జనకపాలెం. అమెరికాలో ఒక్క సంవత్సరం ఉన్నత విద్యాభ్యాసం చేసివచ్చారు వి. ఆర్ హైస్కూల్లో హిందీ టీచరుగా కొంతకాలం పనిచేశారు ఐదుగురు బిడ్డలు, భార్య వున్నారు. వారికి మా సానుభూతి

దేవదాసు

శరత్‌నవల 'దేవదాసు'ను నాటకంగా ప్రదర్శించడం సాహసమే! ఆకథను నాటకరంగానికి పరిమితంచేసి కొందం, మలచుకోవడం చాలాకష్టం ఐనా కోవూరీయుడు శ్రీ పి. చెందురామరెడ్డి నవలను తెలుగుసినిమా నవలానుకు కలగలుపు చేసి, నాటకంగావ్రాసి, తానే దర్శకత్వం వహించి, దేవదాసుగా తానే నటించి, ఆధిక వ్యయప్రయాసాలతో ప్రదర్శిస్తున్నారు 25 తేదీ టౌన్‌హాల్లో రెండోసారి ప్రదర్శించారు. సినిమా అనుకరణ లేకపోతే, నాటకాన్ని సమగ్రంగా అవగాహనపై వుంటే ప్రతిదర్శన ఫలించివుండేది. కరెంటుసహాయ నిరాకరణతో నాటకం మరికొంత రసాభాసయ్యింది. చెందురామరెడ్డి నటన చివరిఘట్టాల్లో రాణించింది.



టౌన్‌హాల్లో వారంరోజుల నెల్లూరు నాటక పోటీల ... 22 తేదీ బహుమతి ప్రదానోత్సవంలో ప్రసంగిస్తున్న, సినీనటుడు డాక్టరు ప్రభాకరరెడ్డి, సభాధ్యక్షుడు కె. వి. ఆర్, సినీదర్శకులు శ్రీ ... శ్రీ వి. రాఘవరావు.

దర్శకసన్మానం

అడపాదడపా సినీజీవులను పిల్చుకొచ్చి సన్మానాలు చేయడం వగైరా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే సింహపురి లలితకళాసమితి 28 తేదీ టౌన్‌హాల్లో సినీదర్శకుడు శ్రీ బి.వి. ప్రసాద్‌ను డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన సన్మానించింది. ఎస్ పి. శ్రీ బి శ్రీకాంతరెడ్డి ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ శ్రీ బి ఎస్ గంపతిరావ్, అసంస్థ అధ్యక్షుడు, మాజీ సింహాసనుడు శ్రీ వంగర వెంకట సుబ్బయ్య ప్రసంగించారు. సన్మానానంతరం 'యథాప్రజ తథారాజ' అన్నవాటకం ప్రదర్శించారు పేరులాగనే ప్రదర్శన కూడా తల్లక్రిందులుగా వుంది.

కోవూరుఫిర్యాదు

సి. వెంకయ్య అనే వి. ఆర్. కాలేజి విద్యార్థి 19 తేదీ కోవూరు సమితి వ్యవసాయ విస్తరణాధికారి వద్దకు విత్తనాల పర్మిట్‌కోసం వెళ్ళాడట. ఆయన అందరికీ పర్మిట్లు యిస్తూనే, యితనికిమాత్రం స్టాకు లేదు, ఇవ్వలేదు పొమ్మన్నాడని; వాళ్ళందరికీ యివ్వడానికి వున్న స్టాకు నాకు ఎందుకు లేదు?_ అని అడిగితే అవాచ్యంపిలిపించి మెడబట్టి గెంటివేశాడని, ఆ విద్యార్థి కలెక్టరుకు ఫిర్యాదు చేయగా, ఆయన కావలి ఆర్.డి.ఓ.ద్వారా దర్యాప్తు చేయిస్తున్నారట

నెల్లూరు బిట్ II గ్రామపంచాయతి

టెండరు నోటీసు

ఈ గ్రామపంచాయతి పరిధిలో యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు ఈ గ్రామ పంచాయతి కార్యాలయములో 14-8-73 మంగళవారం సాయంత్రము 2 గంటలకు సీల్డుటెండర్లు తీసికొనబడును. అదేరోజు సాయంత్రం 3 గంటలకు టెండరుదార్ల సమక్షములో ఈ దిగువ సుదహరించినవారిచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని తెరువబడును. మిగత వివరములు ఆఫీసు పనివేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	కట్టవలసిన డిపాజిట్టు
1.	బాలాజీనగరు మొదటిబిట్‌లోని రోడ్డురిపేరు	రూ. 3500	రూ. 175 లు
2.	బాలాజీనగరు రెండవబిట్‌లోని రోడ్డు రిపేరు	రూ. 4000	రూ. 200 లు
3	ఎ. సి. నగరులోని రోడ్డు రిపేరు	రూ. 3700	రూ. 185 లు
4	రామనగరులోని రోడ్డు రిపేరు	రూ. 4000	రూ. 200 లు

యన్. వెంకటాచలం,

ఎగ్జిక్యూటివు ఆఫీసరు, గ్రామపంచాయతి కార్యాలయము.

సుఖలత మెడికల్ ఏజన్సీస్

శుభ ప్రారంభ సంతోష సందర్భంలో
మా హృదయపూర్వక అభినందనలు

సాధు నారాయణరావు అండ్ కంపెనీ
(Dealers in Rice Mill Parts,
Ball Bearings & Beltings)
(ఫోన్లు: 929, 908)
సంతపేట—నెల్లూరు.

ఫోన్: 940.

శ్రీ తిరుమల వెంకటేశ్వర అండ్ కంపెనీ,
10/119 సంతపేట - నెల్లూరు.
(Dealers in Iron, Hard-ware, Precession
Tools, Paints Lubricating Oils etc.
సుఖలత మెడికల్ ఏజన్సీస్‌కు
మా శుభాకాంక్షలు

శుభాభినందనలు
ప్రారంభోత్సవ శుభతరుణంలో
సుఖలత మెడికల్ ఏజన్సీస్‌కు
మా శుభాభినందనలు
శ్రీ వెంకటేశ్వర ఐరన్ ట్రేడర్స్
సంతపేట - నెల్లూరు.
ఫోన్: ఆంగడి- 876, ఇల్లు- 1174.

జయహో, సుఖలత!
సూరి అండ్ కంపెనీ
ఐరన్, హార్డ్‌వేర్, బెల్టులు, రైస్‌మిల్ పార్టులు,
పైప్ ఫిట్టింగ్స్ వ్యాపారులు
సంతపేట — నెల్లూరు.

సుఖలతా! విజయీభవ!
మాదాల బాలతిమ్మయ్య,
(ఐరన్, హార్డ్‌వేర్, స్పెషల్ పెయింట్లు,
దుర్గాబ్రాండు సిమెంటు స్టాకిస్టులు)
సంతపేట - నెల్లూరు.
ఫోన్ నెం: 547.

సుఖలతకు శుభాకాంక్షలు
రత్నం ఐరన్ స్టోర్స్
సంతపేట - నెల్లూరు.
ఫోన్: 618.
Stockists: British Paints (India) Ltd.,
Dealers: Iron, Hardware, Paints, G.I. Pipes,
Fitting & Asian Paints.
Suppliers: Electricity Board, R & B, P.W.D &
Zilla Parishad.
మీ నూతన గృహములకు, ఫ్యాక్టరీలకు బ్రిటిష్
పెయింట్సుతో శోభచేకూర్చండి!

Phone: 143.
M/s. VAKICHARLA VEERAIAH
Stokcists: M/s Hyderabad Asbestos Cement Products
Ltd., & A. C. C, Cement.
Santhapet - NELLORE.
Branches: Buchireddypalem & Tirupathi.
సుఖలతకు మా విజయాకాంక్షలు.

INAUGURATED BY



SRI ANAM VENKATA RE
On 2nd August 1973
SUKHALATHA MEDICAL
(PHARMACEUTICAL DISTRIBUT
15/562 TRUNK ROAD – NELL
TELEPHONE No. 1146.
STOCKISTS
M/s John Wyeth & Brother Ltd.; I
M/s Themis Pharmaceuticals

Phones: 35-3592, 35-7232
Good Wishers to
SUKHALATHA
MEDICAL AGENCIES
A. N. Arora,
Sales Executive
Post Box No. 698—CALCUTTA-1

సుఖలతకు అభినందనలు
★ ★ ★
స్వదేశీ ఖాదీ భాండార్
16/20 (1) ట్రంకురోడ్డు, నెల్లూరు.
పొందూరు ఖద్దరు ధోవతులు,
పర్టింగులు, కండువాల విక్రేతలు.

చిరంజీవ, సుఖలత!
★ ★ ★
శ్రీ ధనలక్ష్మి రైస్ కంపెనీ
స్టోహపున్‌పేట - నెల్లూరు 2.
(ఫోన్: Res- 624, Mill- 117)

BEST COMPLIMENTS TO
Sukhalatha Medical Agencies
Sri ★
Mallikarjuna Engineering Co.,
Subedarpet Road - NELLORE.
Phone: 528.

సుఖలతా. విజయోస్తు!
★
పి. శేషయ్యచెట్టి అండ్ కంపెని
(ఐరన్ హార్డ్‌వేర్ వ్యాపారులు)
సంతపేట □ నెల్లూరు.

సుఖలతకు శుభాకాంక్షలు
★
టి. రాజ్యశ్వర రెడ్డి అండ్ బ్రదర్స్,
ధాన్యం, బియ్యం వ్యాపారులు
శ్రీ లక్ష్మీప్రసన్న వెంకటేశ్వర రైస్ మిల్
కొడవలూరు (ఫోన్: 29) నెల్లూరు జిల్లా.

DDY

AGENCIES

)RS)

)RE.

BOMBAY.

- BOMBAY.

Phone: 76125

HEARTFUL GOOD WISHES

Burla Venkata Subbaiah,
Venkateswarlu & Co.,
Commission Merchants,
Marvadi Temple St,
VIJAYAWADA-1.

BEST WISHES TO

Sukhalatha Medical Agencies
NELLORE.

R. Subrahmanyam B. COM
Managing Partner:
Vijaya Medical Syndicate,
Gandhinagar, VIJAYAWADA.

My Good Wishes to

Sukhalatha - Nellore

P. C. THOMAS,
Field Manager.
JOHN WYETH & BRO. Ltd.
HYDERABAD.

OUR FELICILATION TO
Sukhalatha
★
C. H. Papa Rao
Nellore Pipe Fitting Stores.
(Dealers: Pumps, Rubber Goods, Rice Mill Parts)
SANTHAPET, NELLORE.

BEST WISHES TO
Sukhalatha
★ ★ ★
Prabha Medicals
(Whole sale & Retail Chemists & Druggists)
TRUNK ROAD - NELLORE.

WISH YOU ALL SUCCESS,
Sukhalatha
Nellore District Chamber of Commerce & Industry.
&
The Iron, Hard Ware and Paints Merchants Asson. (Regd) Nellore.

—ఫోన్: 788
సుఖలత ★★★
శుభోదయ సందర్భాన
★
సుధాకర్ మెడికల్స్
(హోల్‌సేల్, రీటైల్
కెమిస్టిస్ అండ్ డ్రగ్గిస్టిస్)
ట్రంకురోడ్డు, వెల్లూరు.
శుభాశీస్సులు!

Phones: Office: 273, Res: 102.
మీ క్రొత్తసంస్థ 'సుఖలత' కు
మా అభినందనలు, శుభాకాంక్షలు
ప్రైడా సుబ్బరామశెట్టి అండ్ కంపెనీ
సంతపేట ★ వెల్లూరు
(Dealers in. Iron, Hard Ware Machinary, Rice Mill Parts, Ball Bearings, Beltings, Rubber Goods, Pipes & Fittings etc)

Phone. Office; 602, Res: 102.
Hearty Greetings to:
Sukhalatha Medical Agencies
Pyda Engineering Co.,
Dealers in: Oil Engineers, Electric Motors, Machinery Parts, Pumpsets, Pipes & Fittings.

BEST COMPLIMENTS TO;
Sukhalatha.
M/s. Nevella Pitchiah & Sons,
WHOLE SALE CLOTH MERCHANTS,
SHAROOF BAZAAR - TENALI-1.
M/s. Vijayalakshmi Textiles
WHOLE SALE BANIAN MERCHANTS,
SHAROOF BAZZAR - TENALI-1.

WITH THE BEST COMPLIMENTS FROM:
Rtn. Vommina Subrahmaniam,
Prop: M/s V Subrahmanyam and Sons
M/s V. S. Agro-Industrirs.
Managing Partner; M/s. V. S. Plastics,
M/s V. S. Finance Corpn,
M/s Indar Metal Industries.
PARTNER: M/s Nellore Iron Syndicate.
M/s Padma Finace Corpn

కృతజ్ఞతలు

మా ఆహ్వానాన్ని మన్నించి మా నూత్న సంస్థ ప్రారంభోత్సవానికి విచ్చేసిన పెద్దలకు, శుభాకాంక్షలు తెలిపిన వ్యాపార సంస్థలకు, అశేషమైన మా అభిమానకోటికి హృదయపూర్వకంగా కృతజ్ఞతాభివందనములు తెలియచేస్తున్నాము.

–సాధు నరసింహారావు
–నడకుదిటి రామారావు

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మూలపేటలో బిల్డింగు కట్టుబడి 2 97 చ. అ. పెంకుటిల్లు- కట్టుబడి 434 చ. అ. ఖాళీస్థలము 2038 చ. అడుగుల బావి, కొళాయి, కరెంటు, చుట్టు ప్రహారీ గోడ కల యిల్లు విక్రయించబడును.

— వివరములకు —

M. S. KUMAR:
276, Mulapet - Nellore.

అమలాపురం సబ్ కోర్టులో

E P: 27/1973 O. S. 40/1971

శేశ్నక్రొస గ్రామవంటావుకి -డి.హో
పొత్తూరి నరశింహరాజు -జె. డి.

యిందుమూలముగా తెలియ చేయుచేదే మనగా, యీ నెటరు ప్రతివాది తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి యీ నెంబరు డిక్రీతీరగాను పై కోర్టు వారి యెదుట తే 14-8-73 దిని వేలం వేయబడును. గన పాటదార్లు 1/4 వంతు ధరావత్తు సొమ్ముతో హాజరై వేలం పాట పాడుకోవచ్చును. అవసరమైన సమయా యిపీ డి. హో. అడ్వకేటుగారి ఆఫీసులో తెల్సుకోవచ్చును.

— షెడ్యూలు —

తూర్పుగోదావరిజిల్లా, ముమ్మిడివరం తాలూకా, ముమ్మిడివరం సబురిజిస్ట్రారులో చేరిన శేశ్నక్రొసపాకెం గ్రామం తాలూకు- 1) తిరాయితీ పల్లం రీ॥ స॥ నెం 596/3 పూరా యు 0-44 సెంట్లులో తూర్పువైపు యు 0-22 సెంట్లు, 2) తి. వ, రి. స, నెం. 596/4 పూరా- యు 1-85 ట్లులో తూర్పువైపు యు 0-57 సెంట్లు 3) తి. వ, రి. స. నెం. 594/3 పూరా- యు 0-20 ట్లులో తూర్పువైపు యు 0-10 ట్లు, 4) తి వ, రి స నెం. 594/4 పూరా- యు 0-81 ట్లులో పడమర వైపు యు 0 16 సెంట్లు.

వెరసి: యు 1-05 ట్లు. భూమి వేలం కావలెను.

— పి. సూర్యారావు,
వాది తరపు అడ్వకేటు.

ఆత్మకూరు డి. ము. కోర్టులో

S. C. 25/73

యుక్కల వెంకటస్వామి. —వాది.
దేగ నారాయణ. —ప్రతివాది.

వాదికి నీవల్ల చెల్లవలసిన ప్రోనోటు బాకీ రాబట్టుకొనుటకు సిమిద దావా వేసినందుకు నీకు నోటీసునిమిత్తం 10-8 73 తేదీ వాయిదా వేయబడియున్నది. కనుక సదరు రోజు పగలు 11 గంటలుకు పై కోర్టులో హాజరయి ఆక్షేపణలు వున్న యెడల తెలుపు నేది. లేని యెడల నీ గైర్హాజరు మీద తీర్మానించబడును

— కె. చెంచయ్య చౌదరి.
వాది అడ్వకేటు.

శివారెడ్డి పద్యాలు

ఆక్షేపణ

"కాపి యిర్చినోడు కర్ణదంతటివాడు
కూడుపెట్టినోడు యీ భోడు
శివికి ఐలికి, సిగ్గులేదు నీపోతన్న
అంధ్రకవి మార్గ కప్రతిష్ఠ!"

సమాధానము

నిన్న కమొన్న నీలాటిచేతుల
పైన క్రిందగూడ పారబూచ
తీసి బుట్టావేశ, తిరగేశ యెంపాన
అప్ప కొంతనైము వేస్తుజేశ!

నాకదగ్గరోడు నన్ను ఆక్షేపించి
నోడు, దుయ్యబట్టినోడు వోల్లు
వున్నాడు, కాలుజారిపడ్డాడు, పొరపాటు
కబ్జానము, అర్థ మబ్బులాలు!

కాపి యిచ్చినోట్టి కడుపారెయిమంటి?
తిండిపెట్టినోట్టి తిట్టకంటి?
చిన్నతనమునుండి తిన్నిబివాపాలు
వట్టుకుళ్ళ లెక్కపెట్టమెతడు

చెడ్డవారిజట్టి సేవిస్తె స్తతియిస్తె
కందగట్టిగూస్పి కలముపెడితె,
పొట్టదరిపినోట్టి పూతిస్తె పేరట్లో
గొప్పతేసివ్రాస్తె తప్పుగాదు.

ఆ దినాలువేరు అగ్రహారాలిస్పి
కవుల సత్కరించు కాలమేరు,
యీదినాలువేరు యీపరిస్థితులేరు
కవ్వుకాఫియిస్తె గొప్పదాత!

నా కొడ్కేవాటాలో
నీకగూడ వాము యిస్త, నీకెంతకతం
డ్రి! కథ వుమంటి? లోకులు
కాకులు, వదలెయక, దాలకామావెయరా!

స్వగతము

చదివి (?) చిమ పి సాధించెదేముంది?
చదువుకోకపోతె సచ్చెదేంది?
పూరి మేపలోడు పుట్టించేదేవుడు
అతో అలమొ బెట్టి సాకుతాడు!

చదువు సాముకేల సన్నగాడికి తంత్రి
వీడక్కికేల బిడ్డ పాప
పుండబట్టకేను పుచ్చులైపొయివద్ద
యెడ్డెమడ్డి కవిని యెట్లొ చెడ్డ!

బయట వాదివేస్తు (?)ఖిమాలుకున్నాను
ప్రక్కకొరిగి వొదిగి పండుకున్న
యినుకకన్నైన యెగువ కొండలగాలి
దొడ్డగాధ నేను బడ్డబాధ!

నల్పి దగ్గదయిన స్నానంల పానంల,
గబ్బుబట్ట కాడి దెబ్బదింది,
హెల్తు స్పాయిలై ది ఎన్నాళ్ల యీబాధ.
నాటు: వికి నాకు నరకయాత్ర?

ఏమి తప్పుచేస్తె ఏదెడ్డ గాదిస్తె,
ఎవని గొంతుగోస్తె యీదిక్కిట్టి
కలిసిక్క అన్నలైను? వోపికలట్టు
కించపడకు ప్రతిది మంచికే!

అరుణాచలం పిహెచ్.డి.

అరబితల్లొ, బ్యాలొ, అజ్ఞాతవాసంలొ
వీ కొండలోని యేలబడిలొ
నెలసినాలు గడిపి, సెలవు వంకమైన
యెత్తుబడ్డ ! విని, తిత్తిజాలి!

అర్ధరెయ్యిసామి అరుణాచలం- రు!
హంకము తారిదెయ్య వుండిపోత
గెస్టుగా గ నేను హాస్టల్లొ కాన్పుర్ప
పాటు, పాలిపొయిన పావనయిన!

ఏడుకొండలోడ

నినె నమ్ముకొన నీకంటె నాకు దిక్కెవ్వ
నే, నేను యెక్కడున్న
నీకు సేవ జెట్ట నా కోర్కె యీదేశ్య
ఏడుకొండలోడ! యిల్లుజేస్తు!

— —

హైదరాబాదు లేఖ

(మొదటపేజీకొరకు)

తను పింపేయగానే ముందే చెప్పాడు అయినా అధ్యాపకులు ఎందుకు సమ్మె చేసినట్టు? సమ్మె ముగిసింది కనుక యీ సమస్యను ప్రాక్టికంగా శమర్పించవచ్చు. సమ్మె ప్రారంభించి విద్యార్థు ను ముందుకు త్రోశారు - ఎందుకంటే వేర్పాటు ఉద్యమ తీవ్రతకు, అన్ని ఉద్యమాల్లోనూ వారిదే పైచేయి అనిక దా అందరూ వ్యక్తంచేసింది. విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యానికి ఉపాధ్యాయుల రావటమూ నంబరు పార్లమెంటుసభ్యుడు అన్నాడు. దానిని మన అధ్యాపకుల సమ్మె రుజువు చేసింది.

అయినా విద్యార్థులకు అందరికీ అధ్యాపకుల సమ్మెను బలపర స్తూ పరీక్షల బహిష్కరించడం సమంజస మనిపించలేదు. అందుకని వారు మరొకకారణం చెప్పారు. వారికోర్కెలు పూర్తిగాలేదు కనుక బహిష్కరిస్తున్నామన్నారు. దానికి వారు అధ్యాపకులను విమర్శించనక్కర్లేదా! పరిపాలనే ధ్యేయంగల ఆఫీసర్లతో వ్యవహరించడం తెలీని అధ్యాపకులకు 109 రోజుల సమ్మె సాగింది మోకాళ్ళండిక ప్రభుత్వ సిబ్బంది గతే అయింది. రాతిగోడకు తల బాదుకుంటే కలిగే ఫలితం చెప్పక్కర్లేదు కదా! పైగా అధ్యాపకుల్కుంద అనుకున్నది జరగలేదు యీ సమ్మెకు వెనుకగలవారు, ముందు నిల్చున్న నాయకులు చాలామంది నిన్న వేర్పాటువుద్యమంలో కలబడినవారే మరొకసారి యీ పేరుతో వేర్పాటు కావాలను నీరుపోశామనుకున్నారు. అందుకే ఆంధ్ర సేన, వేర్పాటువాద విద్యార్థి నాయకులు వారికి మద్దతు ప్రకటించారు. అయినా మళ్ళీ ఉద్యమం తీవ్రత కృష్ణా, గుంటూరు జిల్లాలకే పరిమితమైంది. దీని అంతరార్థం ఏమిటి?

అంతేగాదు— కొందరి తప్పుకు ప్రేరణతో జరిగే ప్రాణాపాయ వేళలవలెనే- ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదుల "లాంఛన" ప్రాయమైన సలహామేరకు సమ్మె విరమించుకున్నారు. ముందే బసిరెడ్డి సలహా యిచ్చాడు; శరీన్ మరిమరీ అనునయపూర్వకంగా చెప్పాడు; అయినా వినలేదు. చివరకు ఎవరైనా వద్దంటే మానేయాలనే పరిస్థితిలో సమ్మె విరమించుకున్నారు. మన "బుద్ధిజీవుల" దూరదృష్టి యిది! ప్రభుత్వానికి, పైగా సేటు యాజమాన్యానికి వేసం అవగాహన చేసుకోలే బుద్ధిజీవులు వీరు.

కాని విచిత్రమేమంటే వేర్పాటు ఉద్యమం కార్చిచ్చు పెట్టుమాట్లుతుంటే సమైక్యతావాదాన్ని ధైర్యంగా బలపర్చిన కమ్యూనిస్టుపార్టీ మాత్రం యీవిషయంలోం చప్పబడింది. సమ్మె నిరుత్సాహపరం తెలిక కాదు; అధ్యాపకుల కూడా నాటికిను కట్లోలాతికి సహాయం చేస్తున్నారుకదా అని కాబోలు చూస్తూ వూరుకున్నారు. పైగా యీ "బుద్ధిజీవులు" కొందరు వారికి సహగాములుకూడా!

రాలేటి తీర్థ సమ్మె విషయంలో నిజం, న్యాయం చెప్పడానికి వెనుకబడిపోయినా, విద్యార్థుల అవసరాలనుమాత్రం బలపరచారు. అంతకంటే హెచ్చు విషయం ప్రజలను వరసగా కొల్లాకొట్టి తీయుకున్న పెరుగుతున్న ధరలపై సాగిస్తున్న ఉద్యమం. దీనిగురించి అందరూ గమ్మున చూస్తూ ఊరుకున్నారు. కాంగ్రెసు వారయితే, స్వతంత్ర పార్టీ జనసంఘాల వంటే యీ బ్లాక్ మార్కెటీర్లపై తరుచుగా ఆధారపడవల్సినవారేగదా! వీ మాట్లాడతారు? చేసే నేరస్తులను వదలి ప్రభుత్వాన్ని దీనికంతటికి కారణంగా ఖండించడం తేలిక. అవనే కమ్యూనిస్టేతర పక్షాలు చేస్తూ చేతులు ముడుచుకొని కూర్చున్నాయి.

అంటే కమ్యూనిస్టుపార్టీ నాయకులకు యీ బ్లాకమార్కెటీర్ల అందరు దండించవని కాదు. పార్టీ అనుయాయుల్లోనే వున్నారు. వారిని మట్టుకోరు కాని దిగజారివాళ్ళ విషయంలో ఆలాగకాదు. నినాదాలు ఇస్తారు, దాడులు చేస్తారు, శాసనవిరుద్ధమైనా వస్తువులను తమంతటే కంట్రోలు ధరలకు అమ్మిస్తున్నారు దానికో పడలుకొట్టి కర్తకులు వత్తు దగ్గర పెట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. విజయవాడలో జరిగిన యీ హంగామా రాజధాని వ్యాపారస్తులను కలవరపరచలేదు. ఎందుకంటే బలవంతులైన ప్రజానాయకులు, చెప్పినట్లు వినే అధికారులు వారికి అండదండలు ఇస్తున్నారు.

కాంగ్రెసువారు మాత్రం ధరలు అదుపులో పెట్టడాని గోష్టులజరుపుతున్నారు వి. వి. రాజుగారు రెండుమూడు జపారు. వేర్పాటు కాంగ్రెసు నాయకుల రాష్ట్రవిభజన జరిగితే చాలననుకుంటున్నారు; వ్యాపారులతో వారు దీర్ఘాట అనుకుంటున్నారు; నిజంగా ఏమిటి పోతున్నారో తెలియకుండా. పోతే శరీరాన్ని కుదిపి వత్రాలు సమర్పిస్తారు చౌకధర డిపోలు తెరవాలని- ఈ సమయాన్ని ప్రజాసేవా తిరాముఖంగా ప్రజలకు కనపడాలని ఏవో అందోళనలు సాగిస్తున్నారు.

అన్నిటి ఫలితంగా ప్రజలకు ప్రభుత్వమంటే శాసనమంటే మర్యాద నశిస్తోంది; అరాచకం ప్రబలంతోంది. నిన్నమొన్న వేర్పాటు వుద్యమం అదనే చేసింది; నిన్న అధ్యాపకులసమ్మె అదే చేసింది. నేడు కమ్యూనిస్టు దొంగ నిల్వదారులపై దాడులు అదే ఫలితం కలిగిస్తోంది.

మూలకారణం ప్రజలకు, ప్రజాప్రతినిధులకు పరిపాలనతో సంబంధం తెగిపోవడం. కనియీ అరాచకపు ధోరణులు జిల్లాలకు ప్రాకలేదు. కేంద్ర ప్రభుత్వం వాటిపట్ల ఉదాసీనత వహిస్తె పరిస్థితి చెయ్యిదాటిపోతుంది. ఇక్కడి రాజకీయ వర్గాల అందోళన. రాజకీయ సమన్వయం ఆర్థిక రంగానికి ప్రాకితే ప్రజాజీవితం దుర్భరమైపోతుంది. అధిక ధరలకు ఆ దోళన సాగనీయవద్దని ప్రతివ్యక్తి అధికార వ్యవస్థకు అది దారితీస్తేనే పైగా ఉద్యమంగా పరిణమించి వ్యక్తి హింసకు దారితీస్తుంది.

ఈనాటికీ కాంగ్రెసుకు ప్రజలపై పలుకుబడివుంది అని కంకర్తా బద్ ఫలితాలు తెలియచేస్తున్నాయి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా అంతే. కాని ఆ పలుకుబడిని వినియోగించుకొనేమార్గాలు లవ్తమైనాయి విభుల నుండి శాసనసభలు, సంస్థాకార క్రమాలకు యీ అందోళనలు మళ్ళించడాలి. అందుకే ప్రజాప్రభుత్వ స్థాపన అవశ్యకత.

———

పత్రిక రాదు!

లైపుల మార్పు కారణంగా 10—8—73 తేది 'జమీన్‌రైతు' వెలువడదు. - మేనేజరు

పంచాంగం

రవ్యాది గ్రహచారం

ఆగస్టు 4 తేది శనివారం మొదలు 10 తేది శుక్రవారం వరకు వేపాతి దిన పర్యాంతం రవ్యాది గ్రహగతి.

రవి: ఆశ్లేష 1, 2, 3 పాద
కర్కాటక రాశి సంచారం

చంద్ర: చిత్ర, స్వాతి విశాఖ, అనూరాధ, జేష్ఠ మూల, కన్య, తుల, వృశ్చిక, ధనుర్రాసులలో సంచారం

కుజ: రేవతి 2, 3 పాద
మీనరాశి సంచారం

బుధ: ఆశ్లేష 2 వ పాద వక్రి 3 వ పాద వక్రి 4 వ పాద
కర్కటరాశి సంచారం

గురు: శ్రవణ 1 వ పాద వక్రి
మకరరాశి సంచారం

శుక్ర: పూర్వఫల్గుని 2, 3, 4 పాద, ఉత్తరఫల్గుని 1 వ పాద
సింహరాశి సంచారం

శని: ఆర్ద్ర 1 వ పాద
మిథున రాశి సంచారం

రాహు: మూల 4 వ పాద
ధనూరాశి సంచారం

కేతు: ఆర్ద్ర 2 వ పాద
మిథునరాశి సంచారం

కాలమానం

జులై 30 తేది మొదలు ఆగస్టు 28 తేది వరకు శ్రావణ- నం 5 సోమవారములు, 5 మంగళవారములు వచ్చినందున దేశ కాల పాత్రులకు ఘోర, ప్రూర, విషాద సంఘటనలు జరుగవచ్చును.

వర్షవిధి

జులై 30 తేది మొదలు ఆగస్టు 28 తేదివరకు యోగావయోగమువలన దండిగ వర్షం కురియగలుయున్నది.

నిర్దుష్ట ముహూర్తములు

ఆగస్టు 5, 8, 10 తేదీలు సకల శుభ కార్యములకు గ్రాహ్యం.

అశ్లేషకార్తె

ఆగస్టు 3 తేది ఉదయం గం 6-02 మొదలు 16 తేది తెల్లవారు జాము గం 4-39 వరకు ఆశ్లేషకార్తెవుండును. ఇందు వర్షముకురియు హేతువై యున్నది.

ఆగస్టుతిధులు

4 శని	షష్ఠి	సా.	5-31	గం.వ
5 ఆది	సప్తమి	సా.	6 34	,,
6 సోమ	అష్టమి	రా.	7-02	,,
7 మంగళ	నవమి	రా.	8-23	,,
8 బుధ	దశమి	రా.	9-57	,,
9 గురు	ఏకాదశి	రా.	11-43	,,
10 శుక్ర	ద్వాదశి	రా.	1-32	,,

వరలక్ష్మీవ్రతం

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

— —

VISIT

DELHI TRADERS SHOW ROOM

ChenchuramaNaidu Buildings
SUBEDARPET - NELLORE.

For letest Crockery, Glass Work, Pickle Jars and Presentation articles, on competitive rates. (Crockery available for Rent also).

సంతానములేనివారికి చక్కని సదవకాశము

స్త్రీలకు గర్భాశయ దోషములంచి గర్భము ధరించకపోయినను. చిన్న ఆపరేషను చేయించుకొన్ననూ బహుశూలతో బాధపడుతూ గర్భము రాకున్ననూ, మా ఔషధము ఉపయోగించిన మాతృమూర్తులు కాగలరు.

పురుషులకు జీవకణములు సరిగా లేకపోయినను, ఇంద్రియపుష్టి తక్కువై లేవ శక్తి తగ్గిననూ- మా:

"జీవకళామృతము"ను

ఉపయోగించి సంపూర్ణ శక్తిగలవారై సంతానము కలిగించుటకు అర్హులగుదురు. 5-8 73 మరియు 6 8-73 "అజంతా లాడ్జి" (ట్రంకరోడ్డు) నెల్లూరులో మకాంచేసి ఔషధము యివ్వగలరు.

— పూర్తి వివరములకు —

డా॥ ఐ. అంకమ్మరావు A. R. A. C.
పేరాల
చీరాలపోస్టు :: ప్రకాశంజిల్లా.

చిత్ర సమీక్ష

చిక్కటి సన్నివేశాలకు తోడు
చౌకబారు సంఘటనలూ కల్గిన చిత్రం

నేరము – శిక్ష

తెలుగు సినిమా రంగంలో యింతవరకు నటుడుగా బాలయ్య చాలాకాలం క్రితం హీరోగా ప్రవేశించారు. తగిన ప్రోత్సాహం దొరకలేదు. కొంతకాలం వెనుకపడిపోయారు. అప్పుడప్పుడూ చిన్న చిన్న పాత్రల్లో కనుపిస్తూ వాటికి న్యాయం చేకూరుస్తూ వుండేవారు. ఉన్నట్టుండి బాలయ్య సినిమా కథ రచయితగా, చిత్ర నిర్మాత అయ్యారు. తన ప్రథమ ప్రయత్నంలో "చెల్లెలు కాపురం" చిత్రానికి కథ వ్రాసి తానే ఆ చిత్రాన్ని సమర్పించారు. ద్వితీయ ప్రయత్నం 'నేరము-శిక్ష'–ఈ చిత్రానికి కూడా కథ బాలయ్యే వ్రాశారు. ఆంధ్ర ప్రజానీకానికి తానే సమర్పించారు. ఈ చిత్రంలో బాలయ్య ఒక ముఖ్యపాత్ర కూడా పోషించారు.

జీవితంలో జరిగే అనేక సమస్యల్లో ఒకదానిలో ఓడినా మరోదానిలో నిలబడి దీక్షతో కృషిచేస్తున్న బాలయ్య అభినందనీయుడు.

నేరస్థుడు శిక్షననుభవించటంలో ప్రత్యేకత లేదు. కాని ఒకడు చేసిన నేరానికి మరొకడు శిక్షననుభవించటం చెప్పుకోతగ్గ విషయం. ఈ విశేషాన్ని యితివృత్తంగా తీసుకొని బాలయ్య "నేరము-శిక్ష" చిత్రానికి కథ వ్రాశారు.

విజయ్ (కృష్ణ) అనే శ్రీమంతుల కుర్రాడికి కారువేగంలో నడపటం హాబీ. ఆ వేగంలో తన కారు క్రిందపడి ఎవరి ప్రాణాలు పోయినా తనకు బాధేవుండదు. తండ్రి రాజశేఖరం (కాంతారావు), జీవితపు విలువలు తెలియని విజయ్‌ను తీవ్రంగా మందలిస్తాడు. ఒక్కగానొక్క కొడుకు కావటంతో తల్లి కాంత (పండరీబాయి) విజయ్ ఏమి చేసినా సమర్థించేది.

కారు వేగంలో తోరుగా పోతున్న విజయ్ కారుక్రింద చిన్నయ్య (బాలయ్య)కు కళ్ళుపోతాయి. అతని అన్నయ్య చనిపోతాడు. తనకుమారుని జైలుకు పంపటం యిష్టంలేక, కాంత ఆ నేరాన్ని తమ కారు డ్రయివరు గోపాలంచేత ఒప్పిస్తుంది. గోపాలానికి జైలుశిక్ష పడుతుంది.

> ### గిద్దలూరు
> ### గోపాలరావు

ఆ విషయం తెలిసిన రాజశేఖరం విజయ్‌ను తూలనాడుతాడు. కళ్ళుతెరచుకొని మనిషిగా మసలుకోమంటాడు. తన యింటి నుండి వెళ్ళిపొమ్మంటాడు.

పౌరుషంతో పైసా చేతిలో లేకుండా బైటప్రపంచంలోకి వచ్చిన విజయ్‌కు ఎక్కడా వుద్యోగం దొరకదు. జైలుకు వెళ్ళిన గోపాలం చెల్లెలు దిక్కులేని స్థితిలో విజయ్‌కు తటస్థపడుతుంది. తన కారు ప్రమాదంలో కళ్ళుపోయి అనాథ అయిపోయిన చిన్నయ్యనూడా అనుకోకుండా తటస్థపడతాడు. తనమూలంగా చితికిపోయిన యీ రెండు సంసారాలను తాను ఆదుకోవాలని విజయ్ బట్లర్‌గా, రిక్షావాలాగా అనేకరకాలుగా రాత్రింబవళ్ళు కష్టపడి సంపాదిస్తాడు.

> ## ఉత్తమ నటిగా ఊర్వశి శారద!
>
> శారద నటనా వైశారద్యానికి మరొక గుర్తింపు లభించింది. ఆమె అఖిల భారత స్థాయిలో ఉత్తమ నటిగా ఎన్నికైంది. ఆ గౌరవం ఆమెకు లభింపజేసిన మలయాళ చిత్రం 'స్వయంవరం' 1972 ఉత్తమ చిత్రంగాకూడా రాష్ట్రపతి బంగారు పతకానికి ఎన్నికైంది. ఆ చిత్ర దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్ ఉత్తమ దర్శకుడుగా, మంగడ రవివర్మ ఉత్తమ ఛాయాగ్రాహకుడుగా రాష్ట్రపతి బహుమతులకు ఎన్నికయ్యారు.
>
> శారద 'ఊర్వశి' బిరుదు పొందిన ప్రథమ దక్షిణాది నటి. ఇప్పుడామెకే రాష్ట్రపతి అవార్డు రావడంతో ఆమె నిజంగా 'శాం' అనిపించుకున్నది. ఆంధ్రదేశం గర్వించదగిన తార శారద.
>
> ఈ సంవత్సరం రాష్ట్రపతి అవార్డుల్లో తెలుగుచిత్రం పేరు వినిపించక పోవటం మనస్థాయిని నిలుపుకొన్నట్టుంది!

ఆ పూరికి మంచి కంటిడాక్టరు వచ్చాడని తెలిసి విజయ్, చిన్నయ్యకు కళ్ళు తెప్పించేందుకు ప్రయత్నిస్తాడు. తనకు కళ్ళురాగానే తన కుటుంబాన్ని యీ దుర్గతికి తెచ్చిన ఆ విజయ్‌ను హతమారుస్తానని, విజయ్‌కోనే కఠినంగా చెప్తాడు. తనే యీ విజయ్ అని చిన్నయ్యకు తెలియదు. తాను చిన్నయ్యచేతిలో చంపబడ్డా పర్వాలేదని చిన్నయ్యకు కళ్ళు తెప్పిస్తాడు విజయ్. కంటిచూపు వచ్చిన చిన్నయ్య విజయ్‌ను చంపబోతాడు. కాని యింతవరకు తన సంసారాన్ని ఆదుకొని తన కంటిచూపు తెప్పించింది యీ విజయేనని తెలుసుకున్న చిన్నయ్య విజయ్ క్షమాభిక్ష వేడుతాడు. విజయ్ ఉపకారం చిన్నయ్య ప్రతీకారాన్ని పశ్చాత్తాపంగా మారుస్తుంది.

చిత్రంలో నేరము, శిక్ష, ప్రతీకారవాంఛ యిది వస్తావనకు వచ్చిన సన్నివేశాలన్నీ చాలా పటుత్వంతో కూడుకొని వున్నాయి. కారుప్రమాదం జరిగిన తర్వాత విజయ్‌ను పోలీసు అరెస్టుచేసి తీసుకుపోతారని కాంతకు తెలిసిన సన్నివేశము, ఆ నేరాన్ని అమాయకుడైన తమ కారు డ్రయివరు గోపాలాన్ని అంగీకరించమని కాంత కోరిన సన్నివేశము, ఆ తర్వాత రాజశేఖరంవచ్చి తన స్వార్థం కోసం మరో సంసారం దుఃఖసాగరంలో మునిగింపనిని కాంతను తూలనాడటం, ఆవేశంతో కుమారుడు విజయ్‌ను దురుకుమాటలతో దీర్చిదెండాడటం, యీ సన్నివేశాలన్నీ ఒకదానికి ఒకటి అరిగి చిత్రానికి మంచి బిగువును, వేగాన్ని కూర్చాయి.

కారుప్రమాదంలో తన అన్నను చంపి, తనకళ్ళు పోగొట్టింది తనముందు నిలబడి వున్న విజయ్ అని తెలియక, తనకు కళ్ళురాగానే ఆ విజయ్‌ను హతమారుస్తానని చిన్నయ్య ప్రతీకారంతో మాట్లాడటం, ఆ ప్రతీకార తీవ్రతను విన్న విజయ్ మానసిక సంఘర్షణ మరపురాని సన్నివేశాలు.

కళ్ళు తెప్పించిన తర్వాత చిన్నయ్య, విజయ్‌ను చంపబోవటం, తన కళ్ళు తెప్పించింది విజయేనని తెలుసుకున్న చిన్నయ్య పశ్చాత్తాపవేదన చిత్రానికి పతాకసన్నివేశాలు. ఈ సన్నివేశాల్లో దర్శకుడు విశ్వనాథ్ మేధాశక్తి గొప్పగా కనుపిస్తుంది.

ఇలాంటి చిక్కటి సన్నివేశాలున్న యీ చిత్రంలో మామూలు తెలుగుసినిమాల్లో కనుపించే చౌకబారు సన్నివేశాలుకూడా కొన్నివున్నాయి ఉదాహరణకు– విజయ్ వుద్యోగాన్వేషణకు సంబంధించిన విజయ్ మరొక శ్రీమంతులయింట్లో బట్లరుగా చేరటం, ఆ యింట్లో ధనవంతులమ్మాయి బట్లర్‌ను ప్రేమించటం, ధనార్జనకు విజయ్ రిక్షాతొక్కటం, ఏ ఆధారంలేని అతడానిమీద అపవాదులు, అల్లర్లు, వి.న్

—కారత 10వ పేజీలో

ట్రాక్టర్లు రిపేరు చేయబడును

నెల్లూరు వి. ఆర్. కాలేజి దగ్గర కొండయ్య షెడ్డులో గొప్ప నిపుణుడు అయిన శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి ప్రయివేటు మేనేజరు కరీముల్లా గారిచే అద్భుతంగారిపేర్లుచేయబడును. రిపేర్లున్నమ్మ కంగా తక్కువఖర్చుతో ఆలస్యం లేకుండా వెంటనేచేసియివ్వబడును. దయచేసి మా షెడ్డును ఒక్కసారి విచ్చేయ ప్రార్థన.

ఇట్లు,
కరీముల్లాఖాన్

యాలం ప్రకటన
ఆత్మకూరు డి. ము. కోర్టులో
B. P. No. 3 of 71
Kgsc 490 - 69

1. షేక్ హుస్సేన్‌సాహెబ్ వగైరా–డిక్రీహోల్డర్లు (వాదులు)
నుంచె కొండయ్య –జె. డి. (ప్రతివాది)

తే 6-8-1973 దిన పగలు 11 గం॥ మొదలు సాయంత్రం 5 గం॥ లోపున క్రింది షెడ్యూలువారి ఆస్తిపై కోర్టువారి ఎదుట బహిరంగముగా వేలంవేయబడును.

షెడ్యూలు : నెల్లూరు రి॥ డి॥ యిలాక, ఉదయగిరి సబ్ రి॥డి॥లో చేరిన ఉదయగిరి తా॥ తోటలచెరువుపల్లి గ్రామములో జె. డి. ప్రతివాదికి హక్కు అనుభవం గలిగిన స్థిరాస్తి వివరము:–

1. స. నెం 71 ర్నుస నెం 268 ర్నుయ 3-40 సెంట్లు (1.374 హె.) లో య 0-66 టు (0.267 హె) మాగాణి భూమికి హద్దులు: పెదకొండయ్యకుమార్తు చినకొండయ్య, పెదకొండయ్యగార్లభూమి [ద] వాగు, [ప] వాగు, చెరువు అలుగు వాగు, (ఉ) మేకం హుస్సేన్ ఖాదర్‌వల్లి సాహెబ్.

అమీనా క్రయం: రూ 1500/–

2. స. నెం. 5 ర్ను స. నెం. 261-1 రున య 1-45 టు (0.587 హె) లో య 0-48 టు (0.194 హె) మెట్టభూమికి హద్దులు: [తూ] చినకొండయ్య, పెదకొండయ్యల భూమి, [ద] నూలు పాపయ్య జా కొండయ్య భూమి [ప] మునసబుగారి భూమి, [ఉ] వాగు– యీ లోని య 0-48 టు ఇందుకు సంబంధించి నీరు భూమికి పారుదలకయ్యే స. నెం. 163/1 రున దొంక పారంబోకులోనిబావిలో 1/6 భాగం నీరుతోడుకునేహక్కు, కపిల, వద్దిబావి, వగైరాలలో గల భాగము.

అమీనా క్రయం: రూ 900/–

—కోట శ్రీరాములు,
వాదితరపు వకీలు.

నర్సరావుపేట డి.ము.కోర్టులో
S. G. 48/68 E. P. 82/70

మద్ది రామకోటయ్య –వాది (డిహో)
షేకు గంగయ్య వగైరా సులేమాన్ వగైరాలు– –ప్రతివాదులు (జె.డి.లు)

వాదితరపున దాఖలుచేసిన షెడ్యూలు నర్సరావుపేట తాలూకా, చిల్కలూరిపేట గ్రామంలోని ప్రతివాదుల తాలూకు యిస్తిహారు అయి వేలంకావలసిన స్థిరాస్తి వివరం:

చిల్కలూరిపేట మునిసిపాలిటిలో చేరిన ప్రతివాదుల తాలూకు, అసెసుమెంటు నెంబరు 3308 డోరునెం 5/322 రు కావుగం చేయు వేలం కావలసిన యింటికి హద్దులు– [తూ] పీరోజ్‌హుస్సేన్, [ద] షేకు మహబూబ్, [ప] బెల్లియం కంపెనీ రోడ్డు, [ఉ] సయ్యద్ మస్తాన్.

యీ హద్దుల మధ్య 2 గదుల డాబా [illegible]

[illegible] 73

—యస్. రంగారావు.
వాదితరపు అడ్వకేటు.

ప్రశ్నోత్తరావళి

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి.
కొలను బ్రహ్మానందరావు, 7 నాగేశ్వరరావు రోడ్డు, టి. నగర్, మద్రాస్-17.

ఎ. వెంకటేశ్వరరావు నెల్లూరు
'డాక్టరు బాబు' దర్శకుడెవరు?
★ లెనిన్‌బాబు

టి. పార్థసారథి ఉటుకూరు
రామకృష్ణ నటిస్తున్న 'నేను-నాదేశం' ఏమైంది? ఎప్పుడు విడుదలకాగలదు?
★ చిత్రం సెన్సార్‌కూడా అయింది. దాన్ని జిల్లాలవారీగా అమ్మేసి విడుదల చేస్తారట

పఠాన్ ఖాదర్‌ఖాన్ అల్లూరు
'ఆంధ్రజ్యోతి' లో ప్రశ్నోత్తరావళికి వచ్చే ప్రశ్నలన్నీ సినిమారంగానికి సంబంధించినవిగా వుంటున్నాయి. సినిమా ప్రశ్నలే పంపాలని మీరు ఇదివరకెప్పుడయినా ప్రకటించారా?
★ శీర్షిక పేరే 'చిత్రజగత్' కాబట్టి దానికి సంబంధించినవి వుండాలని ప్రత్యేకంగా చెప్పాలా?

సి. బాలకృష్ణారెడ్డి కావలి
'ఒక నారి-వంద తుపాకులు' లో పిల్లల్తో పౌరాణిక విధానంలో డైలాగులు చెప్పే పిల్లవాడు ధూళిపాళ కుమారుడా? పేరు?
★ ధూళిపాళ కొడుకుకాదు. అతని పేరు మాస్టర్ విశ్వేశ్వరరావు అనుకొంటాను.

పి. శశిధర్ కావలి
దర్శకుడు కమలాకర కామేశ్వరరావు, కళాసాగర్ అధ్యక్షుడు పి. ముద్దుకృష్ణారెడ్డిగార్ల అడ్రసులు తెలియజేయండి.
★ కమలాకర కామేశ్వరరావు, నానా రావునాయుడు స్ట్రీట్, మద్రాసు 17; డాక్టరుగారి అడ్రసు నాకు తెలియదుకాని, భూషణ్, కళాసాగర్, 2, పెరియార్ రోడ్, మద్రాసు 17 కు రాయండి.

బి. కొండయ్య నివాలి (ఎం. పి.)
హీరో కృష్ణ మొదట విద్యైనా ఉద్యోగం చేస్తుండేవాడా?
★ ఉద్యోగమేంచేయలేదు.

ఎస్. డి. ఖాదర్‌బాషా పలుకూరు
నేను ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరదలచి మీరిచ్చిన అడ్రసు ప్రకారం వారికి రెండుసార్లు వ్రాశాను. కానీ ఇంతవరకు జవాబులేదు. జవాబు పొందాలంటే స్టాంపులు పంపవలెనా?
★ స్టాంపులు అంటించిన కవరు పంపాలి.

ఎ. నాగేశ్వరరావు అరవపాళెం
తమిళనటుడు ఎం. జి. ఆర్. అడ్రసు తెలుపుతారా?
★ ఆయనపేరు, మద్రాసు అని రాసినా చేరుతుంది. దీనికి నాకు రాయాలా?

వై. శివకోటారెడ్డి రాపూరు
నాగేశ్వరరావు నడిగుండాలు, మరో ప్రపంచం తర్వాత 'చక్రవర్తి చిత్ర' ఆపేశారు. ప్రేక్షకుల ఆదరాభిమానాలు తగ్గిపోతాయనా?
★ ఈ క్రేజులన్నీ మరమ్మత్తు చేయడం వసల్లాడు అనుకున్నారు–అంతే.

ప్రకాష్ సూళ్ళూరుపేట
నటుల చిరునామాలు తెలియజేయనంటూనే అడిగినవారందరికీ తెలియజేస్తున్నారెందుకండీ?
★ సమయసందర్భాలు చూసి యిస్తుంటాను

ఎస్. ప్రభాకర్ నెల్లూరు
'ఉమ్మడి కుటుంబం'లోని 'పోవు చున్నావా' అనే పాటలో ఒక చరణంలో యముడు (రామారావు) 'ఈమె సామాన్య స్త్రీ కాదు సుమా; మరొక్క వరమిచ్చి లాలించి బుజ్జగించి మరలించెద' అంటాడు. కాని, అప్పటివరకు యముడు సావిత్రికి (వాణిశ్రీ) ఒక్కవరంకూడా యివ్వలేదు. మొదటివరం 'మరొక్కవరం' ఎలా అవుతుంది?
★ అదంతా సీరియస్ కాదుకదా! ఇదొక్కటే ఎందుకు మీరు సీరియస్‌గా తీసుకోవాలి?

వి. రామచంద్రరావు నెల్లూరు
పద్మనాభం చిత్రనిర్మాణానికి పూర్తిగా స్వస్తి చెప్పేశాడా?
★ లేదు. టి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వాన ఒక చిత్రం నిర్మించే సన్నాహాల్లో వున్నాడు.

ఎం. భాస్కరరావు ఆల్లూరి
'కలెక్టరుగారి అబ్బాయి' చిన్నప్పరెడ్డి దర్శకత్వంలో విజయవంతమవుతుందా?
★ చిన్నపరెడ్డి రష్యా వెళ్లారు. వచ్చిన తర్వాత చూద్దాం.

జి. ఎస్. ఆర్. రాజోఘర్ (ఎం.పి.)
రాజేష్‌ఖన్నా, హేమమాలిని నటిస్తున్న హిందీ 'ప్రేమనగర్' కు మీరేపేరు పెట్టారు?
★ పేరింకా నిర్ణయం కాలేదు.

అందే వెంకటేష్ నెల్లూరు
నందమూరి సాంబశివరావు నాగేశ్వరరావుతో ఒకచిత్రం నిర్మిస్తానని గతసంవత్సరం అన్నాడు. ఇంతవరకు ఆ ప్రసక్తే లేదు; కారణం?
★ అంధ్యుడు కదా మరి!

పి.వి.ఆర్. రెడ్డి కలిచేడు
మీరు బి. ఏ. నా, ఎం. ఎ. నా?
★ నాది డిగ్రీలేని చదువు.

పి. వి. రమణయ్య నెల్లూరు
ఎన్.టి.ఆర్ చిత్రాలు తక్కువ రోజులు, ఎ. ఎన్. ఆర్. చిత్రాలు వందరోజులు ఆడుతున్నాయంటే ఎన్. టి. ఆర్. కేవలం డబ్బుకోసమే నటిస్తున్నారని అనుకోవలసి వస్తోంది. మీ వుద్దేశం?
★ డబ్బే ముఖ్యమని ఎన్. టి. ఆర్. స్టేజిమీదనే అన్నారుగా!

ఎ. రవికుమార్ వేగూరు
వాణిశ్రీ అడ్రసు చెప్తారా?
★ వీరభద్రయ్యర్ వీధి, నుంగంబాకం, మద్రాసు 34.

సిహెచ్. సత్యం మద్రాసు
'ధనమా-దైవమా' బాగాలేదని టాక్ వచ్చిందట నిజమేనా? ఆ చిత్రం ఎలావుంది?
★ 'ధనమా - దైవమా' చూశాను. షుమారుగా నడిచింది. కాని డబ్బు అది చేసుకోవచ్చు.

ఎం. డి. ఖాదర్ హుస్సేన్ కావలి
నాగేశ్వరరావు నటించే చిత్రాల్లో [illegible] పోయినా [illegible] కథా వస్తు[illegible], దుష్పరిణాముల పైగంగుల [illegible] న్నాయి. అందుకు అక్కినేని ఎంతవరకు బాధ్యుడు?
★ పూర్తిగా బాధ్యుడు.

———

In the Court of the District Munsiff, Gooty

O. P. No. 7/1973

Ameer Bi —Petitioner.

1) Abdul Gani Sab, 2) Mahaboob Sab, 3) Alla Baksh. 4) Jahrabeg. —Respondents.

The Petitioner has applied for the grant of the secession certificate for her share in the amount lying in deposit with the Railway Divisional Officer, Vijayawada. of the deceased husband late Ghouse Mohidden sab, Railway fitter.

This petition stands posted to 23-8-73 for hearing and disposal, if any one has any objection the same may be filed on that date in the court.

—M. NARAYANA RAO, Advocate.

నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. 489/71 E. P. 41/72

కందాళం అశ్వర్థ నారాయణయ్య —డిహో

అవుల రామమ్మ —జె. డి.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే 3-9-73 దిన పై కోర్టువారి యెదుట యేలం వేయబడును.

షెడ్యూలు : నెల్లూరు రి. డి. యిలాకా నెల్లూరు తాలూకా, ముత్తుకూరు సబ్ రి.లో చేరిన పైనంపురం గ్రామంలో నెం 534 రు పట్టా దాఖలా శిస్వలాస్తి మాగాణి, సర్వే నెం 201/1, యె 1-59 ట్లుకు హద్దులు- [తూ] ప్రతివాది తాలూకు భూమి, కొంకెపర్తి బల్లి రామలింగారెడ్డి భూమి, [ద] కావలి రాగయ్య మాగాణి, [ప] కాలువ, [ఉ] పట్టపు నరసయ్య మాగాణి. యీ హద్దులలో ప్రతివాదికి హక్కు అనుభవం గల యె 0-99 ట్లు, సర్వే నెం 201/2 రు యె 1-71 ట్లు మాగాణికి హద్దులు: [తూ] పట్టపు నరసయ్య భూమి [ద] కావలి రాగయ్య భూమి, [ప] కాలువ, [ఉ] బల్లి రామయ్య వగైరాల మాగాణి యీ హద్దులలో ప్రతివాదికి హక్కు అనుభవం గల 0-5¾ ట్లు. కల్లు మాగాణి యె 1-04¾ సెంట్లు. ఈ ఆస్తిని వాది పేరటికి ప్రతివాది తే 17-6-70 దిన నెల 1-కి రు 100 కి 0-50 పైసల వంతున వడ్డీతో చెల్లించేలాగున 1800-00 రూపాయలకు వ్రాయించి యిచ్చిన ఋణ మానం అసలు ఫాయిదాలకు లోబడి డి. హో. కిమ్మత్తు- రు 2500-00, అమీనా కిమ్మత్తు 2600-00.

—ఆర్. వి. గోవిందరావు. డి. హో. త. అడ్వకేటు.

నర్సరావుపేట డి ము. కోర్టులో

S. C. 130/1956 E. P. 312/1968

శ్రీ గోపీనాథస్వామివారు —వాది.

బైరాజు గ్యాపతి S/O హనుమంతరావు- - ప్రతివాది.

పురుషోత్తపట్నం గ్రామంలోని ప్రతివాది తాలూకు తే 20-8-73 దిన వేలం కావలసిన కాపుర చేను దాఖా యింటికి హద్దులు- [తూ] సర్కారు బజారు [ద] డిటో. [ప] బజారు, [ఉ] మారిశెట్టి నాగభూషణం వగయిరాలు. యీహద్దుల మధ్యస్థలం ఇండ్లలో 8 గదుల దాబా ఇల్లు. క్రయం : రూ 300-00 లు.

—ఆర్. పూర్ణానందంగారు, డి హో. అడ్వకేటు.

జనతారైతు

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 9-00
విడిప్రతి	రు. 00-30

ప్రకటన

మా క్లయింటు ప్రకాశం జిల్లా, కందుకూరు తాలూకా 'దివలాటిరిపి' గ్రామకాపు రస్తురాలు శ్రీ నవులూరి నరశింహారావు గారి భార్య ర మా దేవి యిందుమూలముగా యీ ప్రకటన అందరికీ తెలియజేయునది ఏమనగా-

మా క్లయింటుకు వివాహమయి 2 సంవత్సరములయినది ఆమె ప్రస్తుతం గర్భవతి అయివున్నది. మా క్లయింటు భర్త నరశింహారావు, వారి తల్లి, అక్క, బావ, వగైరాల దుష్ప్రవర్తన వలనే వారికి సదరు దివలాటిరిపిలో గల 1) సర్వే నెం 164/1, పట్టా నెం. 11 విస్తీర్ణం యె 1-47 ట్లు, 2) సర్వే నెం 174, పట్టా నెం 11 రులో గల యె 1-25 ట్లు, 3) సర్వే నెం 154 పట్టా నెం 60 లో యె 0-15 ట్లు మొత్తం యె 2-87 ట్లు భూమిన్ని, 9 గదులపూరిల్లు, దక్షిణం 1 గది, తూర్పు 9 గదులు ఉత్తరము 50 గదులు ఖాళీస్థలములతో సహా యావదాస్తులను పరాధీనము చేయవలయునని కుట్రలు పన్నుచున్నట్లు తెలిసినది. మా క్లయింటుకు లోకులనుండి రావలసిన బాకీలు చాలావున్నవనియు, మా క్లయింటుకు లోకులకు బాకీలు లేవనియు, అట్టివి ఒకవేళ యున్నయెడల స్వయముగా చేసిన వనియు మా క్లయింటు మా క్లయింటుకు పుట్టబోయే సంతానమును బద్ధపరచ తాలవనియు తెలుసుకొనేది. మా క్లయింటు భర్త సదరు పై ఆస్తులను ఎలాంటి అన్యాక్రాంతము చేసినను చెల్లనేరదనియు తెల్పుకొనేది.

—చిమ్మిరి నరసింహారావు. 30-7-73 ఒంగోలు అడ్వకేటు.

కందుకూరు డి. ము. కోర్టులో

EP 21/71 Kanigiri SC 407/58

శ్రీ పుష్పగిరి మఠం, కడప —డి. హో.

కాంద్ర దిబ్బయ్య —జె డి లక్.

ఈ క్రింద వివరించిన షెడ్యూలును పై కోర్టువారి యెదుట తే 27-8-73 దిన పగలు 11 గంటలనుండి యేలం జరుగును. పాటలు పెట్టుకొనవచ్చును.

—షెడ్యూలు—

కందుకూరు తాలూకా, కొండారెడ్డి పాలెం గ్రామ పట్టా నెం. 231 రు సర్వే నెం. 39/2 రు యె 2-44 ట్లు (0.987 హెక్టారులు) డి. హో. ధర రూ 200-00 అమీనా ధర రూ 2440-00.

—కె. సత్యనారాయణ, డి. హో. అడ్వకేటు

కనిగిరి డి. ము. కోర్టులో

S. C. 113/69 E. P. 24/71

దారపనేని చెన్నకేశవయ్య —వాది(డిహో)

తాతపూడి దేవసహాయం - ప్రతివాది(జెడి)

ప్రతివాదితాలూకు ఈక్రింది షెడ్యూలు స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట 8-10-73 తేది పగలు 11 గం॥ మీదట యేలము వేయుదరు. కావలసినవారు వేలములో పాటపాడి కొనగోలు చేయవచ్చును.

షెడ్యూలు: 1వ అయిటం: ప్రకాశంజిల్లా కనిగిరి తాలూకా తూర్పు కోడిగుడ్లపాడు గ్రామం పట్టా నెం 182 రు, సర్వే నెం 56 లోని యె 14-28 సెంట్లు లోని ప్రతివాది తాలూకు యె 0 28 సెంట్లు హద్దులు- [తూ] దారి, [ద] మెడసాని బాగయ్య భూమి, [ప] తాతపూడి వెంకయ్య చెన్ని భూములు, [ఉ] తాతపూడి పెదకొండయ్య భూమి- వాది ధర రు 100-00, అమీనా ధర 150-00, కోర్టువారి ధర 150-00.

2వ అయిటము: డిటో గ్రామం, డిటో పట్టాదాఖలా, డిటో సర్వే నెంబరు లోని యె 0-60 ట్లులో, ప్రతివాది ⅓ భాగము యె 0-20 ట్లుకు హద్దులు: [తూ] దారి, [ద] కనమర్లపూడి వెంకటసుబ్బయ్యభూమి [ప] తాతపూడి మల్లయ్య భూమి, [ఉ] వంటకాల్వ. వాదిధర: రు 100/- అమీనా ధర: రు 125/-, కోర్టువారిధర: 125/-.

—కొప్పుల్లి సుబ్బరాయుడు, అడ్వకేటు

వీరిదే ప్రధానపాత్ర (శివపేజీకొరవ)

అంబేద్కర్ ఆదేశానుసారం కులం నిర్మూలించి - గాంధి, వినోబాల తిరగా గ్రామీణ అభివృద్ధి పథకాలను అమలించి - వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యం గల పంచాయతీ రాజ్యాన్ని సృష్టించేసి వుంటే ప్రజలందరికీ హాయి, బాగా నూరింది రీతిని చాలలో అట బాంబు వచ్చేది. ఇది వరన్నా విరుద్ధాలుగా వు అటువంటాయి గాంధేయమే అని అంటారేమో? గాంధీ అక్షరాలా తనను అనుసరించవలసిందని లేదు. అణగారినవున్న వారిని పైకి తేవడం, సహజమైన సావాజీవనాన్ని అందరికీ చేకూర్చడం గాంధీమార్గం. అది జరిగిన తర్వాత అటంబాంబు చేయడమే అహింసా మార్గం కూడా కావచ్చును.

ఎందుకు కాదా? అగ్రరాజ్యాల అమిత మారణాయుధాలు, అటం- హైడ్రోజన్- బాంబులతో కప్పుల, దూరం వెళ్ళి అగ్నివర్షం కురిపించే మిసైల సాధనాలే గదా వాటిని యుద్ధోన్మాదం కాకుండా చేసినది? అదేగదా అమెరికా - చైనాలను, అమెరికా-రష్యాలను, రష్యా- అమెరికలను కల్పినది?

'ఈశావాస్య' ననుసరించి దేశంలో అందరం కలిసి- భోగించి- వర్తించి, మన శక్తిని రక్షణకై పెంచుకుని వుంటే, మన మీదకు దూకే సాహసం చైనా చేసేదికాదు. అప్పుడెన్నో గుడులు కావలెనో తెలియునా, దుస్సాహసానికి?

చైనాకు మనం భయపడవద్దు దానిని గొప్పగా కీర్తించవద్దు పొగడవద్దు, కాని తెగడవద్దు. దాని తత్వం ప్రకారం అది తిప్పలు పడి నెట్టుకవస్తున్నది. దాని పై వ్యాఖ్యానిస్తూ మనం కాలక్షేపం చేయరాదు.

మనదేశంలోనే అతిశాంతియుతంగా ఒక మహావిప్లవం జరిగింది. అప్పుడే అదరం దాని విస్మరించినాము. ఎవరి పేరిట అది జరిగిందో, వారూ విస్మరించి నట్లే వున్నది.

ఏమిటా కష్టం అంటారా? పార్లమెంట్ మధ్యంతర ఎన్నికలలో, తదుపరి గ్రామాలలో పెత్తందార్లు వోట్ల విషయంలో కింది తరగతుల వారిని పిలిపిస్తే ఆ పేదలు రాలేదు. తమ నిర్ణయం తామే చేసుకున్నారు. దానికి దాఖలా: ఓట్లు కొనడం కోసం అభ్యర్థులు సేకరించిన ధనం చాలవరకు మిగిలిపోయింది!

ఈ దేశంలో ఇంతవరకు ఎన్నడూ అట్టి సంగతన జరగలేదు. అది ఎవరైతే పేదలను చక్కగా ఆర్గనైజ్ చేసివుంటే, ఆ శక్తి అజేయమై వుండేది.

ఇప్పుడైనా చేయవలసింది తే. ప్రధానమంత్రి ఆ తరుణాన్ని చేజేలా పోగొట్టుకున్నది. పేదల శక్తిపై తన పార్టీని సంస్కరించి, దండగరాయుళ్ళను పార్టీ నుండి తొలగించి ఆ తొలగించబడినవారు తలయెత్తితే లక్షలాది ప్రజల శక్తి ద్వారా దెబ్బతీసి, దేశానికి ఒక సూక్ష్మ ప్రజాస్వామ్య విధానాన్ని ఆమె సమర్పించి వుండవలసినది. అందుకు మారుగా ఆమె ఏమి చేసిందో చూదాముగదా! పర్యవసానం?

ఆమె ప్రధానమంత్రి ప్రధానపాత్ర అధికారవర్గాలది, దురాశాపరులది, దుస్సాహసికులది.

ఆమె చేయలేదని విచారించి ఇక లాభం లేదు. ఆ పనిని శాంతియుతంగా, సాహసోపేతంగా ఎవరు చేయగలరో వారిదే మున్ముందు ఈ దేశంలో రాజ్యం!

ఎవరువారు? ఎందులోనుండి పుట్టుకొస్తారు? మండే ధరల మంటలలో నుండి ఉద్భవిస్తారా? ధరలపేరిట జరిగే ఉద్యమాలలో నుండి వచ్చే శక్తులలో కొన్ని కలిసికాని, ఒక శక్తి ప్రత్యేకంగాదాని దేశంలోని సామాన్య ప్రజలను ఆర్గనైజ్ చేసి, ఆ పుష్టితో మార్పులు తేగలదా?

ఆ నెహ్రూ, ఆ శాస్త్రి ఈ ఇందిరా దేవి పెట్టిన పరిస్థితులను గుర్తించి, దేశంలో పేదల బలంలో మూర్తశక్తిని తయారు చేయవలసివున్నది. గాంధీ వినోబాల బోధలననుసరించి, 'ఈశావాస్య' ఆదేశానుసారం వర్తించగల రీతి, విధాయి తలుపుకూడా కావలెను.

ఈ సమ్మేళనంతో వచ్చే మహాశక్తికి ప్రజలందరు స్వాగతం పలుకుతారు. దానికై ఎదురుచూస్తాం. ఈ తరుణాన్ని దేశహితైషులు, శ్రేయోభిలాషులు, ధీమంతులు, కార్యశూరులు, ఆదర్శవీరులు జారవిడువరని ఆశిస్తాము.

— —

ఉన్నమాట

(8-వ పేజీకొరవ)

ఇప్పుడు ట్యూషన్ లేకపోవడమనేది అరుదు. ఫస్టుఫారం మొదలు డిగ్రీ విద్యార్థి వరకు అన్ని సబ్జక్టులలో ట్యూషనే! ఒక్కొక్కరు ఇరవైయ్యేసి వందల సంఖ్యలో వుంటున్నారు విద్యార్థులు. కాలేజి లెక్చరర్లయితే పుదయం మొదలు రాత్రి వరకు అవిరామంగా చదువుల సేవలోనే నిమగ్నులై వుంటున్నారు. వీళ్ళవద్ద వున్నంతమంది విద్యార్థులు, ఏ పెద్ద ట్యుటోరియల్ కాలేజీలో కూడా వుండరు ప్రయివేట్లలో వచ్చే ఆదాయం ముందు స్కూలు-కాలేజి జీతాలు అతి స్వల్పం! చదవులకు గైడ్లు. ట్యూషన్లే ప్రాధాధారమైనపుడు మరి స్కూళ్ళు, కాలేజీలు అనవసరమేమోననిపిస్తుంది. ఇటు స్కూలు జీతాలు, పాఠ్యపుస్తకాలతో బాటు; అటు ట్యూషన్లు, గైడ్లు భరించలేక, తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. తమ పిల్లల టక్కరి చదువులు చూసి ఓర్చుకోలేక, ఓర్చుకోక తప్పక మానసికంగా నలిగిపోతున్నారు.

ఈ చదువులతో, ఈ వాతావరణంలో పరీక్షలు నిర్వహించడ కష్టం; స్కూల్లో విద్యార్థి శ్రద్ధాసక్తులు, విద్యాబుద్ధుల్లో బట్టీ వుత్తీర్ణులనుచేసే పద్ధతి గౌరవప్రదంగానూ, ప్రయోజనకరంగానూ వుంటుంది. దీనివల్ల లబ్ధిఉంగా క్రమశిక్షణ అభివృద్ధి కావచ్చు; విద్యావాతావరణం పాడుకాన వచ్చు, విద్యార్థి చదువుకు, తెలివికి మార్గం ఈ పరీక్షలు ప్రారంభించాలేకావు అందువల్లే ప్రధానంగా పరిగణించిన ఈ పరీక్షలను రద్దుచేసి; మరో క్రొత్తపద్ధతినేదైనా ప్రవేశపెట్టడం శ్రేయస్కరంగా వుంటుందని పిస్తుంది.

గురు శిష్యుల సంబంధాన్ని గూర్చి మొదట ప్రస్తావించానే; అవి ద్యార్థుల కోటీల్లో దిబ్బాల కట్టలు అట్లనే వుండినాయి. ఎవ్వరూ అడగరేదట-ఆ కుర్రాడు నంబరంగా చెప్తున్నాడు. ఈ పరీక్షలతో పిల్లకాయల్ని చెడపడమెందుకు?

★ ★ ★

నెలరోజుల పైనుండి జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కాలేజి అధ్యాపకుల సమ్మె గత శుక్రవారం విరమించబడింది. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య, మరికొందరు రాజకీయ నాయకుల హామీ యిచ్చారట; అందువల్ల విరమించుకుంటున్నారట. అంతేకాదు - సలహాదారు శ్రీ శరీఫ్ మీద పరిపూర్ణ విశ్వాసమున్నది, ఆయన తమకు అన్యాయం చేయబోడనే నమ్మకంతో విరమించుకుంటున్నామని కూడా వారు ప్రకటించారు. ముప్పయిఐదు రోజులు తర్వాత, శరీఫ్ గట్టిపట్టు తెల్పుకుంటామనే ప్రతిన తర్వాత-అధ్యాపకులు "శరీఫ్ శరణం గచ్ఛామి" అనవలసి రావడం విచారకరమేమరి! ఈ విశ్వాసాన్ని మొదటనే ఆయనమీద వుంచివుంటే ఎన్ని విధాలుగా బాగుండేది?

అధ్యాపకులు సమ్మె విరమించినందుకు సంతోషించాల్నా అవసరంలేదా అనే సందేహం కలగుతున్నది. జరగవలసిన నష్టం జరిగిపోయింది. ఇప్పుడు విరమిస్తే ఏమి, విరమించకుంటే ఏమి? దీనికి సంతోషాలు అభినందనలు ఎందుకు? ఆంధ్రప్రదేశంలో నే కాలం వృథా అయిపోయింది; మిగిలిన సంతల్లోకూడా విద్యార్థులు స్కూళ్ళను వొదిలి వెళ్ళిపోవలసివచ్చింది; ఈ విద్యా సంవత్సరానికి, వరావిద్యా సంవత్సరానికి మధ్య ఎడమే లేకుండా పోయింది; 365 రోజులు పిల్లల 'సెలవు' లోనే పుండిపోవలసివచ్చింది. తమ సమస్యలు ఎంత సమర్థనీయమైనవైనా, తమ బాధలు ఎంత దయనీయమైనవైనా, తమ కోర్కెలు ఎంత న్యాయమైనవైనా ఈ విద్యా మయంలో అధ్యాపకులు సమ్మె చేయవలసిందా? అవశ్యమయంలోనా వారు హఠం వేయవలసింది?

అధ్యాపకులే విద్యార్థులను బడికి వెళ్ళవద్దనడం, పరీక్షల నిర్వహణలో తలమున్కలు కావలసినవారు విధులలో కాళ్ళు దాపుకొని నిరాహారంగా నిరాహార దీక్ష బూనడం శాలై రీత్యాన్ని సూచిస్తుంది. విద్యారంగంలో పెచ్చు పెరిగిపోయినఅరాజక వాతావరణాన్ని చూస్తున్నపుడు ఈ యథార్థవాదికి ఆవేదనతో అనిపిస్తుంటుంది-విద్యాలయాలన్నిటిని ఒకటిరెండేళ్ళు మూసేస్తే మంచిదికదా ! ఏమైనా తల్లిదండ్రులనేవాళ్ళు మూగ ప్రేక్షకులుగా, కీలుబొమ్మలుగా వున్నంత కాలం మన చదువుల రంగపు స్థితి ఇలాగే వుంటుందని నా అభిప్రాయం.

— —

చిత్రసమీక్ష

(9వ పేజీ కొరవ)

హీరోయిన్ను అపహరించి వివాహం చేసుకోబోవటం, మన్నించరాదు. ఈచిత్రం యీ చిత్రాన్ని సగభాగం దురాక్రమణ చేసింది. ఇదిమిగ చిత్రంలో బాలా మెరుగ్గా వుంది.

కథా గమనంలో కొన్ని లోపాలు కనిపిస్తాయి. నేరం చేసిన విజయ్ పనిపిగా ప్రతీకారం యిల్లు వదలిపోయేడు చైతన్యంలోకి వచ్చిన విజయ్ లో పశ్చాత్తాపం కనుపిస్తుంది. కాని తాను చేసిన నేరానికి జైలు శిక్ష ననుభవిస్తున్న గోపాలాన్ని ఒక్కసారైనా జైలు దగ్గరకు వెళ్ళి పలకరించడు. అసలు నేరంచేసింది తానేనని పోలీసు దగ్గరకు వెళ్ళి ఎందుకు చెప్పకూడదు? అలా చెయ్యలేదు సరికదా, కనీసం గోపాలం సంసారాన్ని గాని, తన మూలంగా బలిపోయిన దివ్యయ్య సంసారాన్ని విచారించేందుకుగాని తనంతతానుగా ప్రయత్నించాడా అంటే లేదు. రైల్లో ప్రయాణం చేస్తూవుండే గోపాలం చెల్లెలు ఢిక్కులేని స్థితిలా కనపిస్తే చేరదీసి ఆదరించాడు. ఆదేవిధంగా దివ్యయ్య ఒక బస్టీలో ఒకటనపడితే వారి కుటుంబానికి సహాయపడతాడు. వాడు అలా ఆ స్నేహంగా కనుపించక పోయివుంటే వారి సంగతే అంతేకొని పుదేదులుగాదు తన ఋణుకుదెరవు కోసమే ప్రయత్నాలు సాగిస్తూ వుండేవాడు

పండరీబాయి శాంత పాత్రలో జీవించింది. మగ్యంగా తన కమారుని శిక్షను చి వారా కొలెందుకు ఆమె చేసిన ప్రయత్నంలో ఆమె నటన అపూర్వం. కంద్రిపాత్రలో నాగారావు మమ్మాద్ర్లు సరితాగాడు. చిత్ర రెండవభాగంలో బిడ్డరికి ప్రామ ఖ్యత లేకపోవట వెలితిగనే వుంది. కృష్ణ నటన మామూలే. సత్యనారాయణ విలన్గా సరామామూలే. కృష్ణకుమారి పెద్దపాత్రలేదు. భారతి మగ్గానికి కనిపించింది. రావుగోపాలరావు ను నిన్ను తంగా హాస్యం అందించాడు. బాలయ్య చిన్నపాత్రలో మంచి నటన చూపాడు. ఇది మంచి బరువైన పాత్ర, బరువు తగ్గకుండా పోషించాడు బాలయ్య. చిన్నపాత్ర అయినా, దయివరు గోపాలం పాత్రలో పిడిర నాగేశ్వరరావు ప్రేక్షకుల దృష్టిని ఆకటుకు.

మామాకురి జాన్సన్, సముద్రాల వ్రాసిన మాటలు మెరుగ్గా వున్నాయి. పాటలు చెప్పుకోతగినవేవు. రాజేశ్వరరావు సంగీతం పరవాలేదు.

— —



కొండబిట్రగుంట శిబిరంలో అరమరలేక ఒకే వంక్తిలో భోంచేస్తున్న విద్యార్థులు. రెండవ వరుసలో మొదటివ్యక్తి శిబిర నిర్వాహకుడు శ్రీ టి. షల్లారెడ్డి. రెండవ వ్యక్తి సర్పంచ్ శ్రీ కె. గోపాలరెడ్డి.
రెండవచిత్రం పారాపలుగు పట్టుకొని చెరువు మరమ్మత్తు చేస్తున్న విద్యార్థి బృందం.

కొండబిట్రగుంట క్యాంపు: ప్రత్యక్ష కథనం

కాలేజి యువకుల కాయకష్టం

పుస్తకాలు పట్టే హస్తాలు పలుగు పారలు మోస్తాయా? కలాలతో వ్రాయడమే నేర్చిన చేతులు గడ్డపారలతో త్రవ్వడమా? పట్టణాల్లో తిరగడానికలవాటు పడ్డ కళ్ళు పల్లెటూళ్ళలో కలుస్తాయా? పాలాలగనిమంచి దనడ స్తాయా? చెరువు గట్టుమీద నిలిచి చెమటోడ్చి వ చేస్తాయా?

పల్లెటమంది పట్టణాలకు, ప్రశాంత వాతావరణం నుండి నవ నాగరికత 'న యిస్'లోకి వేలం వెర్రిగా పరుగులెత్తుతున్న యువతరం, తిరిగి గ్రామసీమల వైపు పరుగిడం, రైతు సమస్యలను అవగాహన చేసికొని, గ్రామాభ్యుదయానికి నడుంకట్టి పనిచేయడం ఈ రోజుల్లో సాధ్యమా?

—సాధ్యమని ఇటీవల ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. "మన భారతీయ జీవనానికి జీవనాడి వంటి గ్రామసీమలకు యువజనంతరలి వెళ్తున్నారు. ఒక

కొండబిట్రగుంటలో 'కరువుపై యువతరం దండయాత్ర' జూలై 1 తేదీ ప్రారంభమై 25 రోజులు అవిచ్ఛిన్నంగా జరిగింది. ఆ దండయాత్రలో పాల్గొన్న సైనికులు విశ్వోదయ - ఎన్. బి. కె. ఆర్. కాలేజి విద్యార్థులు నలభైమంది, స్థానిక యువకులు 30 మంది. ఈ సైన్యానికి కమాండర్ ఇన్ చీఫ్-అంటే శిబిర నిర్వాహకుడు-వాకాడు కాలేజి ఎకనమిక్స్ అధ్యాపకుడు శ్రీ టి. షల్లారెడ్డి ఉత్సాహం ఉరకలు వేసే యువకుడు; ఎండకు గాలికి తట్టుకొని నిలబడగల్గిన సత్తావున్న గట్టి మనిషి. పిల్లకాయల్ని ఒకదారిలో నడిపించడం, కలిసి మెలిసి స్నేహంగా వుండగలగడం అలవాటుబడిన కార్యదక్షుడు. ఆయనకు సహాయకుడు-అంటే శిబిరకాలంలో నిర్వహింపబడే శ్రమదాన కార్యక్రమాలను పర్యవేక్షించే వర్క్ సూపర్‌వైజరు - వాకాడు కాలేజి చరిత్రాధ్యాపకుడు శ్రీ ఎం. డి

మా ప్రత్యేక విలేఖరి

పిక్నిక్‌గా కాదు; విలాస విహార యాత్రగానూ కాదు. పల్లెజనంతో కలసి, వారి నిజ పరిస్థితులను ఆకళింపు చేసికొని, అనుభవంలోకి తెచ్చుకొని, గ్రామజీవితంలో అంతర్భాగంగా మారిపోవాలని వెళ్తున్నారు. పైపై మెరుగుల నగర జీవిత వ్యామోహంనుండి, హృదయవిదారక వాస్తవిక గ్రామీణ పరిస్థితుల మధ్యకు-చెలోకి; పాశ్చాత్య నాగరికతా ప్రభావంతో కలుషితమైన ప్రాంతాలనుండి భారతీయ సంస్కృతి వాహిని యింకి పోతున్న యిసుక తిన్నెలమీదికి; వెలుగు జిలుగుల జీవితాల్లోంచి అంధకార బంధురమైన అతుకు బ్రతుకుల అవరణంలోనికి సాగుతున్న మహాప్రస్థానమిది. నవీకం పుమీద యువతరం సాగించే దండయాత్ర"—అని ప్రచారం చేస్తూంది ప్రభుత్వం.

అది ఉత్త ప్రచారార్భాటమే నన్న అనుమానం ఈ విలేకరికి! అందులో నూ ముఖ్యంగా ఈ 'దండయాత్ర'లో విద్యార్థులు భాగస్వాము లవుతున్నారంటే ఆశ్చర్యం కల్గించింది! ఆ దృశ్యం కళ్ళారా చూడాలన్న కోరిక కల్గింది.

నెల్లూరుజిల్లాలో రెండుచోట్ల ఇట్టాంటి 'కరువుపై పోరాటాలు' సాగుతున్నాయని తెలిసింది. ఒకటి- గూడూరు సమితి చిల్లకూరులో; రెండోది - కావలి సమితి కొండబిట్రగుంటలో. ఆ రెంటిలో ఏదో ఒక శిబిరానికి వెళ్ళి ఆ పోరాటం కథా కమామిషూ తెలుసుకుందామనుకున్నాడీ విలేఖరి.

'స్వామికార్యం, స్వకార్యం' అన్నట్లు శిబిర సందర్శనతో పాటు, శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దివ్యపాదారవింద సాన్నిధ్యమూ లభించే దానున్నుంది కదా అని కావలికి దాదాపు ఎనిమిదిమైళ్ళలో వున్న కొండబిట్రగుంటకు వెళ్ళాను.

రసూల్ ఖాన్.

ఈ 'దండు'కు దాదాపు నెలరోజులు అందరికీ దలు కల్పించడం, వసతివీర్పాట్లు సక్రమంగా చేయించడం శ్రమతో కూడిన పనే! ఆ శ్రమను హుషారుగా ఉత్సాహంగా తీసుకొని నిర్వహించినవారు కొండబిట్రగుంట యువ సర్పంచ్ శ్రీ కె. గోపాలరెడ్డి, కావలి సమితి బి. డి. ఓ. శ్రీ రామపిచ్చిరెడ్డి.

చుట్టుపట్ల పచ్చని చెట్లతో నిండివున్న కొండమీద నిండుగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి అధిష్ఠించి వున్నాడు. దిగువ పెద్దకోనేరు. కోనేరుకు దగ్గర్నే నాంచారమ్మ సత్రం; చెంతనే ఆర్యవైశ్య సత్రం. అక్కడే వీర్పాటు చేయబడింది శిబిరం.

ఇక శిబిరవాసుల దైనందిన కార్యక్రమం గురించి తెలుసుకొందాం- విద్యార్థులు, విద్యార్థేతర యువకులతో కలసి ప్రతిదినం ఉదయం 6గం నుండి దాదాపు 11 వరకు శ్రమదానం; తర్వాత విశ్రాంతి; మధ్యాహ్నం 3 గం. నుండి సాయంకాలం 6 వరకు గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి, గ్రామీణులను కలుసుకొని, వారితో గ్రామ సమస్యలను గురించి ముచ్చటించడం, వారి సాంఘిక ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకోవడం. దానిమీద శిబిరం ముగిసేలోగా ఒక నివేదిక తయారు చేయాలి.

ఈ సైనికులు కరువుతో యుద్ధం సాగించింది కొండబిట్రగుంట పడమటి చెరువుమీద. ఆ చెరువుక్రింద హెచ్చు తక్కువ 120 ఎకరాలు సాగవుతుంది. పోయిన డిసెంబరులో వచ్చిన భారీవర్షాలవల్ల చెరువుకు గండ్లు పడ్డాయి. ఆ గండ్లు పూడ్చడం, పట్టిపోసి చెరువు కట్టను గట్టిపరచడం విద్యార్థులు తలపెట్టిన 'గట్టి మేల్.'

శ్రమదాన కార్యక్రమం కొనసాగుతుండగా ఈ విలేఖరి అక్కడేవుండి ఎంత మాత్రంవని జరుగుతూంది, ఎట్లా జరుగుతూంది చూచివచ్చాడు విద్యార్థులు చెట్టా పట్టాలేసుకొని, ఎంతో ఉత్సాహంగా ఆనందంగా, అది శ్రమ అనకొకుండా పని చేసుకపోవడం గమనించాడు. ఆట్టుఆట్టుగా చేరి చెరువు మరమ్మత్తు గమ్మత్తుగా హుషారుగా చేస్తుండినారు. గండిపని పూర్తి చేయడంవల్ల చెరువు ఆయకట్టు షుమారు 120 ఎకరాల సాగుబడికి గ్యారంటీ వీర్పడింది. చెరువుకు వచ్చే వాగుకు పడ్డ వరి రెండు గండ్లనుకూడా ఆ సైనికులు పూడ్చేశారు. అందువల్ల చెరువుకు వచ్చేనీరు వృథా కాకుండా, చెరువులోనికే వచ్చేందుకు వీలైంది. పట్టిపోయడంవల్ల అక్కడక్కడా అస్తుబిస్తుగా వుండిన చెరువుగట్టు గట్టిపడింది. ఇంతవరకు జరిగిన పనివిలువ ఉజ్జాయింపుగా 2 వేల రూపాయలకు మించి వుంటుందని అంచనా.

మధ్యాహ్నం వారితో కలసి శిబిరానికి వచ్చాను; వారితోనే భోంచేశాను భోజనం బాగానే వుండింది. ప్రొద్దున విద్యార్థులకు టిఫిన్‌కూడా యిస్తారట. మొత్తంమీద అది మృష్టాన్న భోజనం కాకపోయినా, విద్యార్థులు తరతమ భేదాలులేకుండా, సంతుష్టిగా భోంచేయడం చూడ ముచ్చటగా వుండింది. త్రాగేందుకు మంచినీళ్ళుమాత్రం కొంత యిబ్బంది కరంగా వుండినాయి.

భోజనానంతరం క్యాంపు నిర్వాహకులను పలకరించాను. శ్రీ టి. షల్లారెడ్డి ఈ పథకం వుద్దేశ్యాన్ని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు గ్రామ సమస్యలను, పల్లె వాతావరణాన్ని తెలియజేసేందుకు, సామాన్యజనుల జీవన విధానాన్ని అర్థం చేసుకొనేందుకు, వారితో కలసి సమష్టిగా పనిచేసే అవకాశం కల్పించేందుకు, విద్యార్థుల దృష్టిని వాస్తవిక పరిస్థితుల వైపుకు మళ్ళించేందుకు ఈ పథకం చేపట్టబడిందన్నారాయన. ఇందులో గ్రామస్తులనుండికూడా చెప్పుకోదగిన సహకారమే లభించిందని, తమ వసతి సౌకర్యాల విషయంలో సర్పంచ్, బి డి ఓ వగైరాలు బాగా సహకరించారని అన్నారు.

ఈ శిబిరంవల్ల మీ గ్రామానికేదైనా ప్రయోజనం కల్గిందా? అని సర్పంచ్ గోపాలరెడ్డిని అడిగాను. కొంతవరకు ప్రయోజనకరంగానే వుందన్నాడాయన. పూర్తి అవసరాలు తీరకపోవచ్చు; కాని యింతమంది విద్యార్థులు యిక్కడ 25 రోజులుండి శక్తివంచన లేకుండా పని చేయడం, మా సమస్యలను అర్థం చేసుకోవడం మాకెంతో సంతోషంగా వుందన్నాడు.

ఎక్కడెక్కడనుంచోవచ్చి, 25 రోజులు ఆ సత్రాల్లోవుండి, ప్రతిరోజూ తట్టాబుట్టా పట్టుకొని విద్యార్థులు పనిచేస్తుంటే ఆ గ్రామస్తులు ఒక్కరోజుకూడా వారితో కలిసి పనిచేసినట్టు కనిపించలేదు. అందుకు

కారణంలేకపోలేదు. రెక్కాడితేగాని అపూట డొక్కాడని నిరుపేదలు వారు. శ్రమదానమనే పేరు వింటేనే వారు; ఇక 'దాన' మేది దానికి 'శ్రమ' వారి వద్ద మిగిలివుంటేకదా? కామా ఒక చెయ్యివేసి, ఒక పార పట్టి తీసి, నిస్వార్థంగా విద్యార్థులు చేస్తున్న కృషిలో కలవాలని వారికి మనస్సులో వున్నా - అపూట తిండి సమస్య వివరవుతుంది! కరువు రక్కసితో పోరాటం సాగించేముందు, ఆరోజు ఆకలి రక్కసిని తరమడమే వారి తక్షణ సమస్య!

ఐతే ఈ యుద్ధంవల్లనే కొండబిట్రగుంట సస్యశ్యామలమై పోయిందని, ఇక ఆ వూరికి ఏ సమస్యాలేదని అనుకోవడం భ్రమ. ముఖ్యంగా మంచినీటి సమస్య వుంది. దాదాపు 2 వేలకు పైగా జనాభా వున్న ఆ వూరికి స్వామికోనేరు ఒక్కటే ఆధారం అందరికి అదే, అన్నిటికీ అదే! ప్రతి మాసంలోనూ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి; విపరీతంగా జనం వస్తారు. వచ్చినజనం స్నానపానాదులన్నిటికీ ఆ కోనేటి నీరే వాడుకుంటారు. వేసవిలో నీటిమట్టం మట్టగించిపోతుంది. పాత బిట్రగుంటలోవుండే ఒక మంచినీటి బావికూడా అడుగంటి పోతుంది. అప్పుడు మంచినీటికి మంచి కటకటే!

ఈ యిబ్బంది తప్పించాలంటే-స్వామి కొండకు దిగువ మంచినీటి బావులువవేయ అవకాశముంది. అక్కడ ఒకటి రెండు పెద్దబావులు త్రవ్వి, కొండపైన ఒక రిజ

—తరువాత 12వ పేజీలో

పల్లెలు

(4వ పేజీతరువాత)

నిర్మించుకొని నిర్వహిస్తున్న ఈ ఆదర్శ సంస్థకు అధ్యక్షుడుగా బండా వెంకట రమణారెడ్డి, ఉపాధ్యక్షుడుగా కలిచేటి భాస్కరరెడ్డి, కార్యదర్శిగా గడి కృష్ణారెడ్డి, ఉపకార్యదర్శిగా గడి నరసారెడ్డి కోశాధికారిగా దొడ్ల కృష్ణారెడ్డి, ఉపకోశాధికారిగా భీమకోటి సంజీవరావు ఎన్నుకోబడినారు.

ఇద్దరు కోశాధిపతులు నిర్వహించవలసినంత ఆర్థిక స్తోమత వున్నట్లుంది ఈ సంఘానికి! సంఘ నిర్మాణ, నిర్వహణల్లో బి. పి. ఆర్. ఓ. శ్రీ ఎం. రామమూర్తి ప్రోత్సాహ సహకారాలు పూర్తిగా వున్నట్లున్నాయి.

ఫ్రండ్సు బ్యాంకు యాత్ర

ఫ్రండ్సు బ్యాంక్!– ఠీవేవుంది ఈ పేరు! సంఘసేవా కార్యక్రమాల ఆసక్తితో నిర్వహించే ఈ బుచ్చిరెడ్డిపాలెం సంస్థ, పొరుగుసంఘాలతో కలిసి, 60 మంది మిత్రులను ఒక బస్సులో నాలుగురోజుల పాటు నాగార్జునసాగర్, శ్రీశైలం వగైరా ప్రదేశాలు త్రిప్పిరిసుకొచ్చింది. 'నీ స్థానాన్ని నీవు తెలిసికో' అనే కార్యక్రమం క్రింద ఈ విజ్ఞానయాత్ర వీర్పాటైంది. ఇంత చక్కని యాత్రను వీర్పాటైన ఫ్రండ్సు బ్యాంకు అధ్యక్ష కార్యదర్శులు దశరథ రామయ్య, సూరిబాబులను; బి. పి. ఆర్. ఓ. రామమూర్తి, ఏ డి. ఓ. బాలకృష్ణరావులకు అభినందించాలి!

నెల్లిపూడి పి. సి. ఓ.

కోట టెలిఫోన్ ఎక్స్‌ఛేంజికి చెందిన నెల్లిపూడికి 21 తేది పబ్లిక్‌కాల్ ఆఫీసు పెట్టారు. టెలిఫోన్‌శాఖ ఎస్. డి. ఓ. శ్రీ సుబ్బారావు ప్రారంభోత్సవంచేయగా, గూడూరు ఏ. ఎస్. పి. శ్రీ నాగరాజ్ అధ్యక్షత వహించారు. పి. సి. ఓ. నంబరు 82.

మల్లూరు సర్పంచ్ ఎన్నిక

ఉద్యోగోద్యమ సందర్భంలో, ఆ ఉదయకులో వెంకటాచలం సమితి మల్లూరు, సర్పంచ్ శ్రీ పొదారెడ్డి రామచంద్రారెడ్డి తనపదవికి రాజీనామా చేశారు. ఆ రాజీనామా ఆమోదించబడి, 24 తేది ఎన్నిక జరిగింది. శ్రీ దప్పూరు వేణుగోపాలరెడ్డి నిష్పోటీగా ఎన్నికయ్యారు.

రిల్‌కెమ్ ప్రొడక్ట్సువారి తయారి

రిలింక్

(ఫౌంటెన్ పెన్ ఇంక్)

విద్యార్థులు నేడు కోరేది; అందరూ నేడువాడేది రిలింక్. ప్రతిరిలింక్‌తో ఆకర్షణీయమైన ఉచిత బహుమతి పొందండి. మా ఇతరప్రొడక్టులు: రిలింక్ జెల్ రిలిగమ్, రిలై స్టాంప్ పింక్, మార్కిట్ స్టెల్స్. ప్రతి పట్టణములయందు స్టాకిస్టులు కావలెను వివరములకు

Relchem Products,
17/162, Tipparajuvari St.
NELLORE (A. P.)

ప్రకటన

నెల్లూరు నవాబుపేటలోని ముకుందపురం అనగా పోలీసులైనువద్ద తూర్పు ఉత్తరం రోడ్లు కలిగి, సిమెంటు ప్రహరి గోడలు కట్టబడియున్న కాంపౌండులోని 33¾ అంకణముల యింటి నివేశనమును విక్రయించబడును. వలయువారు యీ క్రింది అడ్రెసువారిని తెల్పుకొనవలెను.

తంగిరాల కృష్ణమూర్తి,
నవాబుపేట - నెల్లూరు.

కావలెను

B. Com. చదివి కనీసం రెండు సంవత్సరములు అకౌంటెంటుగా అనుభవము వున్నవారు ఇద్దరు కావలెను. టైపుచేయుటకు యిద్దరు కావలెను. స్త్రీలు కూడా అప్లయి చేయవచ్చును. అప్లికేషన్లు స్వహస్తారితో వ్రాసి పంపవలెను.

Advt. Box No. 195
Zamin Ryot - Nellore.

ప్రకటన

అందరూ ముందుగా తెలియజేయునది ఏమనగా, నా కుమారుడు వి. హనుమంతరావు (V. H. Rao) కు, నాకుగాని, మా కుటుంబమునకుగాని, మా వ్యాపారమునకుగాని, తే 9-2-71 ది. లగాయతు ఏలాంటి సంబంధము లేదు. అతను చేయు అప్పులకుగాని, మా వ్యాపార లావాదేవీలకు గాని, మాకు రావలసిన బాకీలు వసూలుచేయుటకు ఏలాటి సంబంధము లేదు. అట్లు ఎవరయిన చెల్లించిన అందులకు మేము బాధ్యులముకాము.

వి. వి. రమణయ్య,
ప్రొప్రయిటరు,
రైతు డిపో (రిజిస్టర్డు)
18-44 బార్కాసు - నెల్లూరు-1.

ప్రకటన

అందుమూలమున తెలియచేయునది ఏమనగా, పూర్వము క్రింద సూచించిన కంపెనీలయందు సేల్సు రెప్రజెంటేటివ్‌గా పనిచేయుచున్న వి. హనుమంతరావు (V. H. Rao) అను నతను ప్రస్తుతము మా కంపెనీలయందు పనిచేయుటలేదు. కాన మా కంపెనీల వ్యవహార లావాదేవీలు అతనితో జరిపిన అందులకు కంపెనీ వారు బాధ్యులుకారు.

N. R. N. Ayyar & Co
Kurnool.
N. R. N. Ayyar & Co.
Nellore.

Insecticides & Allied Chemicals
"Narayanapuram"
Medavakkam (P. O.)
MADRAS - 43.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 9-00
విడిప్రతి	రు. 0-80

హాటకచేరి

నెల్లూరు యువకుడు, ఇంజనీరింగ్ విద్యార్థి శ్రీకాకుళంలో చిత్రవధ చేయబడ్డాడు!

నెల్లూరు యువకుడొకడు శ్రీకాకుళం అడవుల్లో ప్రాణాలు కోల్పోయాడు.

-ఇట్లాచెప్తే అందులో పెద్ద విశేష మేమీ కనిపించదు చాలామందికి. అలాంటి దృష్టిలో అతడు అమాయకుడు, అర్భకుడు, ప్రకటనేచ్ఛగలవాడు.

సహజ ప్రాణిక పోరాటంవల్లనో, కాకతాళీయంగానో ప్రమాదవశాత్తునో అతడు చనిపోలేదు. చంపేశారు!

-ఇట్లాచెప్పినా అది సర్వసాధారణంగా జరిగే ఏ హత్యో అనో అని కొట్టి పారెయ్యొచ్చు కొందరు!

కానీ అతనిది ఒట్టి హత్యకాదు – చిత్రవధ!

వికసించాల్సిన పుష్పం తొడిమ త్రుంచి, రేకురేకూ విడదీసి, కసకసా నలిపి, కాలి [illegible]



మునుకూరు రాజారాంరెడ్డి

[illegible]

రాల్లో ఒక పోలీసు ఏజెంటు ద్రోహం కారణంగా పోలీసులకు పట్టుబడ్డాడు. విప్లవ రహస్యాలు బయటపెట్టమని అతనిని అనేక చిత్రహింసలకు గురిచేసింది ఏకంగా మూడుకోట్ల వర్షకాలం ఎన్ని చిత్రహింసలకు లోనుచేసినా, ఒక్క రహస్యం కూడా బయటపెట్టడానికి తిరస్కరించిన ఆ ప్రవీరుడిని దుర్మార్గపు కిరాయి పోలీసులు కర్కశంగా కల్చివేశారు..."

ఇది నిజమో కాదో తెలియదుకానీ, అతన్ని చిత్రహింస పెట్టారనడానికి మాత్రం దాఖలా – అతని శవం ఫోటో. గుర్తుపట్టడానికి వీల్లేని స్థితిలో–కడుపు కన్న తల్లికూడా పోల్చుకోలేని స్థితిలో – రాజా రామ్‌రెడ్డి ఫోటోను పోలీసులు తీసుకొచ్చి అతని యింట్లో చూపెట్టారు. అది జరిగింది మే నెలలో. అతని ఆత్మీయులెవరూ గుర్తుపట్టలేకపోగా, ఆ ఫోటోను కనపర్తిపాడు అంతా తిప్పారు పోలీసువారు. ఎవ్వరూ మాకు తెలుసునని చెప్పలేకపోయారు.

** గోపి **

[illegible]

చేశాతనుకొంటాం. అది అతని దృష్టిలో నేరం కాకపోయినా, చట్టందృష్టిలో నేరం కాబట్టి, దాన్ని విచారించడానికి ఈ ప్రజాస్వామ్యదేశంలో పకడ్బందీగా ఒక వ్యవస్థను ఏర్పాటుచేసుకున్నారు. ఈ దేశంలో జరిగే ఏ నేరానికైనా శిక్ష విధించే అధికారం ఆ స్థానానికి మాత్రమే వుంది. దానిపట్ల ప్రభుత్వానికి గౌరవవిశ్వాసము.

నేర నిర్ధారణకు మనం ఒక విధానం నిర్దేశించుకున్నాం; దానికిబద్ధులమై వ్యవహరిస్తున్నాం. అదికారణంగా, మన న్యాయస్థానాలపట్ల నమ్మకంలేదని బాహాటంగా ప్రకటిస్తున్నవాళ్లు, సాయుధ పోరాటంతో తప్ప ఈ సమాజంలో విప్లవంరాదని అభిప్రాయపడే [illegible] కాముకావిస్తున్న వార్ని హామార్చుకుంటే ఈ దేశం పురోగమించదని నిర్ణయించుకున్నవారు మన [illegible] వ్యవస్థకు, మన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన శక్తులుగా లెక్కకొంటున్నాం. మరి అటువంటి శక్తులను శిక్షించడానికైనా మనకొక పద్ధతివుంది కదా! దాన్ని అనుసరించడం దా మనం ఏర్పాటుచేసుకున్న న్యాయస్థానాలపై మనకు నమ్మకం నిజంపుకోలేకపోతేవిలా?

[illegible]

కొండపల్లిటిగుంట

(11వపేజీ తరువాయి)

[illegible]

జనవాణి

(ఐవ-పేజీతరువ)

ఇంతవరకు ముఖ్యాకారణము. శరీరానికి కేంద్రప్రభుత్వ లో వున్న వలసు బడిని మనం పూర్తిగా కనిపోగి దుకోవలెను. ఈ వసతిని మనం కారణిపుచుట నష్ట దాయకము

నెల్లూరు – వెన్నెలకంటి రాఘవయ్య

▲

సైకిల్ – గ్లాకోట్

ఈమధ్య నాసైకిల్కు సైర్లు ట్యూబు కావల్సివచ్చి నవాబుపేటలోని సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సులో పర్మిట్ తెచ్చుకొని, ట్రంకురోడ్డులో వున్నవారి స్టోరుకు వెళ్లాను. సైరు, ట్యూబులతోపాటు ఒక గ్లాకోట్ పొట్లంకూడా కొనాలని వారు ఆంక్ష విధించారు. కొనకపోతే సైకిల్ సామాను యిచ్చేదిలేదు పొమ్మన్నారు. సైకిలుకు గ్లాకోట్‌కు సంబంధమేమిటయ్యా; ఎందుకు కొనాలి? అని అడిగితే– 'మీరొక్కరేకాదు, అందరూ ఇదేవిధంగా తీసుకొంటున్నారు' అని బిల్లుపుస్తకం చూపించారు.

సైకిలు సామాన్లకు గ్లాకోట్‌కు వున్న [illegible]

కాంధవ్యమేమిటో అధికారులు విచారించి తెలుసుకోవాలనికోరింది.

—ఒక సైకిల్‌వాలా

శ్రీరామా ఫైనాన్సు కార్పొరేషన్

శ్రీరంగరాజపురం - నెల్లూరు-2

బెనిఫిషియల్- కం- సేవింగ్ స్కీము

14 వ డ్రా 21–7–73 ఫలితములు

251 యస్. పాండురంగారావు, కామవరపుకోట.

499 వి. వెంకటరమణారెడ్డి దవ్వూరువారిపాలెం.

155 యం. నయాజ్ అహ్మద్ S/O హైదర్-నెల్లూరు.

899 సి. బాలమురళీకుమార్ S/O రంగనాథం-నెల్లూరు

19 టి. యస్. మూర్తి-మద్రాసు-1.

శ్రీరామా స్మాల్ సేవింగ్ స్కీము

6 వ డ్రా 9-7-73

704 పి. వి. సుబ్రహ్మణ్యం, నెల్లూరు

1184 అమరా ఉషారాణి, ఇందుకూరుపేట

— మేనేజింగ్ పార్టనరు —

శ్రీరామా ఫైనాన్స్ కార్పొరేషన్.

INDO-NATIONAL LIMITED,

Andhrakesari Nagar - NELLORE-4

Dt. 1-8-1973

TENDER NOTICE

Sealed Tenders are invited for the supply of wooden furniture for dining hall for workers Tender Schedules can be had from the Office of the Company on Monday, the 6th of August 1973 on payment of Re. 1/- The last date for submission of tenders is 10—8—1973 at 3·00 P. M. Full details and specifications and quantity of furniture can be had from the Tender Schedule.

Phone : 1099 Sd. N. MANABB

Grams : "NIPOBATERIES" Deputy Managing Director.

శ్రీ జయలక్ష్మి ఫైనాన్స్ కార్పొరేషన్

(రిజిష్టరు నెం. 937)

చిన్నబజారు (Phone; 595PP) నెల్లూరు-1,

బెనిఫిషియల్ కం సేవింగ్స్ స్కీముయొక్క

22.7.73 తేదిన జరిగిన మొదటి "డ్రా" ఫలితములు

బహుమతుల వ. నెం.	పేరు-అడ్రసు	కూపను నెం.	ప్రైజు విలువ రూ.
1.	శ్రీ తులసి వెంకటసురేష్‌బాబు S/O రామకృష్ణయ్య. అభ్యంకరంవారివీధి, నెల్లూరు	1387	రూ. 25,000
2.	అయితా సువర్ణ. D/O చెంచయ్య, వప్పులవీధి, నెల్లూరు	1473	రూ. 6,000
3.	వాకు శీనయ్య, ల్యాండ్ లార్డు రైల్వేరోడ్డు కోవూరు, నెల్లూరుజిల్లా	0155	రూ. 3,000
4	ఆర్ కృష్ణవేణమ్మ W/O వెంకటరమణయ్య అలగానిపాడు, నెల్లూరుజిల్లా	1460	రూ. 1,500
5.	కొండేరి వెంకటసుబ్బమ్మ W/O నాగరత్నంశెట్టి, కొత్తవంగల్లు కోవూరు తా.	0059	రూ. 750

కన్సొలేషన్ ప్రైజులు: 1 నుండి 5 వరకున్నూ, 6వ ప్రైజునుండి 5:వ ప్రైజువరకున్నూ మా ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

షరా: పై స్కీములో బహుమతి, కన్సొలేషన్ బహుమతిపొందిన సభ్యులకు లోగా మా కార్పొరేషన్ చే యివ్వబడినటువంటి క్యాష్ సర్టిఫికేట్లను (బాండ్లను) కార్పొరేషన్ మేనేజింగ్ పార్టనర్‌కి అందచేసి వారివారి ప్రైజు మొత్తములను 8–8–73 తేదినుండి పొందవలసినది. కన్సొలేషన్ బహుమతిపొందిన సభ్యుల క్యాష్ సర్టిఫికేట్లను మాత్రము తిరిగి వావను యివ్వబడును.

2 ఈ స్కీముకు సంబంధించిన 2 నుండి 72 వరకు జరుగవలసిన "డ్రా" లు ప్రతినెల 22 తేది ఉదయం 10 గంటలకు మా కార్పొరేషన్ ఆఫీసునందు జరుపబడును. ఏకారణముచేతనైనను ఆరోజు సెలవు యేర్పడిన 23 తేది జరుపబడును. ఆయా నెలలలో బహుమతి పొందిన సభ్యులకు పోష్టుద్వారా తెలుపబడును.

— ఇట్లు —

యస్. సత్యనారాయణ,

మేనేజింగ్ పార్టనరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.)